SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 164

విజయవాడ, శనివారం 14—9—1968 THE ANDHRAPATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

302925

ఆంధ్రపత్రిక చిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్, వ్యంగ్య చిత్రాలతో తాజా సరి వార్తలతో వెలువడుతుంది.
ప్రతివారంతప్పక చదువుచున్నారా!

యూనీకెమ్
మందులలో నమ్మదగిన పేరు
యూనీకెమ్
శివారపాలెం, విజయవాడ

ఉద్యోగుల సమ్మె నిషేధించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం

రాష్ట్రపతివే ఆర్డినెన్సు జారీ: అత్యవసర సర్వీసులు జాబితా ప్రకటన

సమ్మెలో పాల్గొన్నా, ప్రోత్సహించినా జైలుశిక్ష, జరిమానా: వారెంటు లేకుండా అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13: ఏ అత్యవసర సర్వీసులోనైనా సమ్మెను నిషేధించడానికి కేంద్ర ప్రభుత్వం అధికారాలు సంక్రమింపజేసుకోంది.

19వ తేదీ ఉద్యోగులు జరుపనలపిన సమ్మెను నిషేధించడానికి కేంద్రానికి అధికారాలు యిస్తూ రాష్ట్రపతి నేడు ఆర్డినెన్సు జారీ చేశారు.

చట్ట విరుద్ధమైన సమ్మెకు పాల్పడేవారిపై శిక్ష విధించడానికి పై ఆర్డినెన్సు అవకాశం కలుగచేస్తున్నది.

అలా సమ్మె చేసేవారికి ఆరు నెలలు జైలుశిక్ష లేదా రెండువేల రూపాయల జరిమానా, లేదా జైలుశిక్ష, జరిమానా రెండూకూడా విధించవచ్చు.

ప్రభుత్వం వారు అత్యవసరంగా భావించే అన్ని సర్వీసులకు యిది వర్తిస్తుంది. కేంద్రంతో సంబంధం గల సర్వీసులకు కూడా వర్తిస్తుంది.

ఈ ఆర్డినెన్సు వెన్వెంటనే అమలులోకి వస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లో మినహా దేశానికంతటికీ వర్తిస్తుంది.

రాజ్యాంగంలోని 123(1)వ అధికరణం కింద ఈ ఆర్డినెన్సు జారీ చేశారు.

ఆర్డినెన్సు కిందకు వచ్చే అత్యవసర సర్వీసులు: (1) తంతితపాలా టెలిఫోను సర్వీసులు (2) రైల్వే సర్వీసు—ప్రయాణికుల రాకపోకలకు, సామానుకు సంబంధించిన వాహన, నౌకా, విమాన సర్వీసులు (3) విమానాశ్రయాల సర్వీసులు, విమానాల భాగుచేత సర్వీసులు (4) సరకుల నిల్వ, రవాణా, ఎగుమతి దిగుమతులు. (5) దొంగ వ్యాపారాన్ని అరికడుతు సరకుల ప్రయాణికుల్లోరవాణా. (6) టంకర్‌ల (7) కేంద్ర రక్షణ వ్యవస్థలోని సర్వీసు (8) కేంద్రానికి సంబంధించిన ఏ ఇతర సర్వీసులయినా.

(9) పార్లమెంటుకు శాసనాలు చేయడానికి ఉన్న సర్వీసు

వీటి విషయంలో ఒక ప్రకటనద్వారా అత్యవసర సర్వీసు కింద ప్రకటించవచ్చు.

ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఏ అత్యవసర సర్వీసులోనైనా సమ్మెను నిషేధించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే ఒక జనరల్ ఉత్తర్వు ద్వారా లేదా ప్రత్యేక ఉత్తర్వు ద్వారా అలా చేయవచ్చు.

ఆర్డినెన్సు ననుసరించి ప్రభుత్వం ఆరు నెలవరకు ఆ అధికారం కలిగి ఉంటుంది. దానిని మరి ఆరు నెలలు పొడిగించవచ్చు.

ఆర్డినెన్సు ప్రకారం చట్ట సమ్మతం కాని సమ్మెను ఎవరు ప్రకటించినా, అందులో ఎవరు పాల్గొన్నా వారికి ఆరు నెలవరకు జైలు శిక్షగాని, రెండువందల రూపాయల జరిమానాగాని, లేదా రెండూ గాని విధించవచ్చు.

చట్ట సమ్మతం కాని సమ్మెలో పాల్గొనడంవలనగా ఇతరులను ప్రోత్సహించే ఏ వ్యక్తి కలుపైనా ఒక సంవత్సరంవరకు జైలు శిక్షగాని వేయి రూపాయల వరకు జరిమానాగాని లేదా రెండూగాని విధించవచ్చు.

చట్ట విరుద్ధమైన సమ్మెకు ఎవరైనా బుద్ధి పూర్వకంగా ధన సహాయం చేసినా, సైకం ఖర్చు పెట్టినా అట్టివారికి ఒక సంవత్సరం జైలు శిక్షగాని, లేదా వేయి రూపాయల జరిమానాగాని, లేదా రెండూగాని విధించవచ్చు.

ఆర్డినెన్సు కింద నేరం చేశాడని అనుమానించే ఏ వ్యక్తినైనా పోలీసు అధికారులు వారంటు లేకుండా అరెస్టు చేయవచ్చు.

పారిశ్రామిక వివాదం చట్టంలో లేదా మరే ఇతర చటంతోగాని అసంబద్ధంగా ఉన్న ఆర్డినెన్సులోని నిబంధనలు, దాని కింద జారీ చేసిన ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

గృహనిర్మాణ పథకం (భూమిలస్వాధీన) చట్టం

అయిదు, ఆరు నిబంధనలు చెల్లవని హైకోర్టు తీర్పు

హైదరాబాదు, సెప్టెంబరు 13: 1961వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ పథకాల (భూమి స్వాధీనం) చట్టం అయిదు, ఆరు సెక్షనులను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు తోసివుచ్చింది.

నష్ట పరిహారానికి సంబంధించిన విభాగాలు అని. సైయద్ అజాం హుసేని ఎనిమిది మంది దాఖలు చేసిన పిటిషన్‌పై పై తీర్పు యిచ్చారు. బోర్డు వారు నష్ట పరిహారం నిర్ణయించి భూములను స్వాధీనం చేయవలసిందిగా తాకీదులు జారీ చేశారు. వాటిని నిలుపుదల చేయవలసిందిగా ముందు చర్యలను తీసుకోకుండాను పిటిషన్‌లో కోరారు.

రాజ్యాంగంలోని 14వ నిబంధనకు, 31(2) నిబంధనకు పై చట్టంలోని అయిదు ఆరు సెక్షనులు తక్కే సణకరంగాఉన్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు.

12 ఎకరాల 24 గుంటలకు 15,570 రూపాయలు నష్ట పరిహారంగా నిర్ణయించడం జరిగిందని, ప్రస్తుత విలువ 5.5 లక్షల మేరకు ఉందని పిటిషనర్లు పేర్కొన్నట్టుగా న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే తమ తీర్పులో పేర్కొన్నారు.

ఈ విషయంలో కౌంటర్ అఫిడవిట్‌ల కూడా ఏమీ పేర్కొనలేదు. దాఖలు చేసిన దస్తావేజుల ననుసరించి కూడా విలువ ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తూంది. అందువల్ల నిర్ణయించిన ధరకు కోరుతున్న ధరకు తేడా ఉంది. ఈ వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది

14వ తేదీన ఢిల్లీలో భారత సోవియట్ ప్రతినిధుల సమావేశ దృశ్యం ఎడమనుంచి తొలి వారు సోవియట్ ప్రతినిధివర్గం నాయకుడు ఫిర్యుబిన్

కోటియా గ్రామాలు ఆంధ్రవానివే

సింగ్‌దేవ్‌కు చవాన్ స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13

ఒరిస్సా పుచ్చుకోవడానికి అలవిగాని పథంగా పత్రాలద్వారాను, ఇతరత్రాను లభ్యమైన సాక్ష్యాధారాల దృష్ట్యా కోటియా గ్రామాలు ఖచ్చితంగా ఆంధ్రకు చెందినవేనని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్ దేవ్‌కు చెప్పివేయడంతో, ఈ విషయమై ఒరిస్సా ప్రభుత్వం లేవదీసిన వివాదం నిన్న సాయంత్రం పరిష్కారమైంది.

దేశీయాంగ మంత్రి సూచనపై ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. సమావేశానికి శ్రీ చవాన్ అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ తరపున ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు చర్చలలో పాల్గొన్నారు. ఒరిస్సా తరపున ఆ రాష్ట్రం ముఖ్యమంత్రి, హోమ్ మంత్రి హాజరయ్యారు.

కోటియా గ్రామాలు ఆంధ్రకు చెందినవని నిరూపించడానికి ఆంధ్ర ప్రతినిధులు అధికారపూర్వకమైన, నిర్దుష్టమైన సాక్ష్యాన్ని అందజేశారు. 1951 ఒరిస్సా జనాభా లెక్కలలో ఈ గ్రామాలు చేరలేదని చర్చల సందర్భంగా వెల్లడి అయింది. ఒరిస్సా రాష్ట్రం నిర్దేశించిన లగాయతూ దశాబ్దాలుగా అభించిన సాక్ష్యం యావత్తుకూడా ఈ గ్రామాలపై ఒరిస్సా వాదం నిలువదని స్పష్టం చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న రాత్రి "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ, సమావేశం వాతంవల్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కోటియా గ్రామాలు తమకు చెందినవన్న ఆంధ్ర నిదేశ్ వాదం ఈ సమావేశంలో నెగ్గింది.

అంతకుముందు శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని రాష్ట్రంలో నెలకొనివున్న పరిస్థితిని వివరించారు.

32 మంది అధికారుల అప్పీలు కొట్టివేత

రొడీషియా న్యాయస్థానం తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: ఆయుధాలను అక్రమంగా అదీనంలో ఉంచుకొన్నారన్న ఆరోపణలపై మరణశిక్ష విధించబడిన 32 మంది ఆఫ్రికన్లు చేసుకున్న అప్పీలును రొడీషియా న్యాయస్థానం నేడు తోసివుచ్చింది.

బి. బి. సి. ఈ విషయాన్ని తెలియ జేసింది 1965 రాజ్యాంగం ప్రకారం స్మిత్ ప్రభుత్వమే రొడీషియాలో న్యాయబద్ధమైన ప్రభుత్వమని న్యాయస్థానం పేర్కొన్నది.

రొడీషియాపై అజ్మాయిషీని బ్రిటన్ తిరిగి పొందగలదని తాను విశ్వసించడంలేదని రొడీషియా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. రొడీషియాలోని అల్ప సంఖ్యాక శ్వేతజాతి ప్రభుత్వంపై ఆంక్షలు విధించడం ద్వారా బ్రిటన్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించినదని మరో న్యాయమూర్తి అన్నారు.

రొడీషియా ప్రభుత్వం చేసిన శాసనం చెల్లనేరదంటూ బ్రిటిష్ ప్రీవీ కౌన్సిల్ యిచ్చిన తీర్పు దృష్ట్యా ఆఫ్రికన్లు అప్పీలు చేసుకొన్నారు

ం:ం

ముఖ్యమంత్రి పర్యటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13: ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి సెప్టెంబరు 17వ తేదీన హైదరాబాద్‌నుంచి రైలులో బయలుదేరి ఒంగోలు వెడతారు.

జనాభా ప్రాతిపదికన రాష్ట్రాలకు 60 శాతం కేంద్రం సహాయం

జాతీయాభివృద్ధి మండలి సంఘం నిర్ణయం

భారీ ప్రాజెక్టులను కొనసాగించడానికి పది శాతం, తలసరి ఆదాయం తక్కువగావున్న 6 రాష్ట్రాలకు పది శాతం కేటాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:

నాల్గవ ప్రణాళికలో రాష్ట్రాలకు కేంద్రం సహాయాన్ని ఎంపికచేసే విషయంలో జనాభా అంశానికి వెయిటేజి 60 శాతంగా వుండాలని జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం నేడు నిర్ణయించింది.

ప్రస్తుతం ఈ వెయిటేజి 70 శాతంగా వున్నది.

కేంద్రం సహాయంలో పది శాతాన్ని, అఖిల భారత తలసరి సగటు ఆదాయంకంటే తక్కువ తలసరి ఆదాయాన్ని కలిగి వున్న ఆరు రాష్ట్రాలకు సంచి ఇవ్వాలని కూడా సంఘం అంగీకరించింది. ఆ ఆరు రాష్ట్రాలు ఇవి: బీహార్, కేరళ, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్. కేంద్రం సహాయం పంపిణీ విషయంలో ఈ క్రింది వాటికి కూడా పదిశాతం వెయిటేజి ఇవ్వాలని నిర్ణయించారు: (1) తలసరి ఆదాయానికి సంబంధించి మూడు సంవత్సరాల మేరకు తలసరి సగటు పన్ను వసూలు కృషి (2) భారీ ఇరిగేషన్, విద్యుత్ పథకాల కొనసాగింపు (3) ఆరూ రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలు.

1968 జూలై నెలలో జరిగిన జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం సమావేశంలో రూపొందించిన పద్ధతి ప్రాతిపదికగా నేటి నిర్ణయాలను తీసుకొన్నారు.

నేటి సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, కేరళ, మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్ ముఖ్యమంత్రులు, బీహార్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌లు, అస్సాం, మద్రాసు, జమ్ము—కాశ్మీర్ ఆర్థిక, ప్రణాళిక, రెవిన్యూ, సహకార శాఖ మంత్రులు, సుబర్బన్ ప్రధాన కార్యదర్శి హాజరైనారు. కేంద్ర ఆహార వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధి కంపెనీ వ్యవహారాలు, రవాణా, నౌకా వాణిజ్యం, కార్మిక, రైల్వే, వాణిజ్య, ఆరోగ్య, కుటుంబ నియంత్రణ, వర్క్స్ సప్లయి, నీటి పారుదల, సాంఘిక సంక్షేమం శాఖల మంత్రులు, రిజర్వు బ్యాంకు గవర్నరు కూడా సభలో పాల్గొన్నారు.

(యు. ఎన్. ఐ.)

పారిశ్రామికంగా వెనుకబడ్డ రాష్ట్రాలకు అధిక సహాయం

బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ: ఆంధ్రవాదానికి ఎన్‌డిసి సంఘంలో పెక్కు రాష్ట్రాల మద్దతు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13.

నాలుగవ ప్రణాళికకు కేంద్ర సహాయం వాటా ప్రాతిపదికపై నేడు జాతీయ అభివృద్ధి మండలి ఉపసంఘం సమావేశంలో ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలకు, పురోగతి చెందిన రాష్ట్రాలకు మధ్య వాగ్వాదం జరిగింది.

ప్రణాళికా సంఘం, జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘానికి అందజేసిన ఒక సూత్రం ప్రాతిపదికగా చర్చకు లేగింది.

కేంద్రం యిచ్చే సహాయంలో ప్రస్తుతం వలె జనాభా ప్రాతిపదికగా 70 శాతంగాక, 55 శాతం యివ్వాలని తలసరి ఆదాయం ప్రాతిపదికగా 20 శాతం యివ్వాలని, అధిక పన్నుల్ద్వారా వనరులు రాబట్టడానికి కృషి చేసినందుకు 5 శాతం, ప్రత్యేక కార్యక్రమాలకు 20 శాతం యివ్వాలని ప్రణాళికా సంఘం అన సూత్రంలో ప్రతిపాదించింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చర్చను ప్రారంభిస్తూ గత మూడు ప్రణాళికల్లోనూ తమ రాష్ట్రంలో వ్యవసాయం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పారిశ్రామికపరంగా కొరవడిందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పారిశ్రామికంగా పురోగతి చెందని రాష్ట్రాలకు పెద్ద దామాషాలో సహాయం యివ్వాలని ఆయన కోరారు.

మైసూరు, కేరళ, ఒరిస్సా, రాజస్థాన్ ముఖ్యమంత్రులు, ఉత్తరప్రదేశ్, బీహార్ గవర్నర్లు ఆయన కోరికను గట్టిగా బలపర్చారు.

అయితే మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ మాట్లాడుతూ, ప్రణాళిక సంఘం ప్రతిపాదించిన సూత్రం స్వల్ప కృషితో పురోగమించిన రాష్ట్రాలకు నష్టం చేస్తుందని పేర్కొన్నారు. ప్రణాళికాలక్ష్యాలను నెరవేర్చినందుకు, ఆ రాష్ట్రాల ప్రజలు మూడించిన ఉత్సాహానికి ఆ రాష్ట్రాలను శిక్షించరాదన్నారు.

వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక పద్ధతి సహాయంలో తమకెట్టి ఖేదాభిప్రాయం లేదని, కాని దానికిచ్చే ప్రాధాన్యతను అసలు ప్రశ్న అని శ్రీ నాయక్ పేర్కొన్నారు. గుజరాత్ ఆర్థిక మంత్రికూడా ఆయన వాదనను బలపర్చారు. (యు. ఎన్. ఐ.)

ఆంధ్ర ముఖ్యమంత్రి జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం సమావేశం సమావేశానికి ప్రారంభోపన్యాసం చేస్తూ మంత్రి శ్రీ వి. వి. గిరి మాట్లాడుతూ, ప్రణాళికల్లో సమతుల్యత అవసరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం తక్కువగావున్న రాష్ట్రాలు ఎనిమిది వున్నవని 1964—65 సంవత్సరానికి సంబంధించి ప్రణాళికాసంఘం సంకలించిన లెక్కలు

(మిగతా 2 వ పేజీలో)

పాలసరఫరాకు బృహత్పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 13:

చతుర్థ ప్రణాళికా కాలంలో పశువుల పెంపకం, పాలసప్లయి పథకాలకు 3.8 కోట్ల రూపాయలు వెచ్చించడం జరుగుతుందని పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టరు సి. కృష్ణారావు వెల్లడించారు.

రాష్ట్రంలో పాల సరఫరాకు కేంద్రాల ద్వారా పాల సరఫరాకు ఒక బృహత్ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో 'మిల్కుబూత్'లు నెలకొల్పడం జరుగుతుందన్నారు.

పశుసంవర్ధక శాఖ, సాంప్రాజెక్టు పిబ్బంది సమన్వయం ప్రసంగించారు. పశువుల పరిస్థితి మెరుగుపరచడానికి వివిధ చర్యల విషయం ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు.

పశుసంవర్ధక శాఖ పశువుల పెంపకం, పాలసప్లయి పథకాలకు 3.8 కోట్ల రూపాయలు వెచ్చించడం జరుగుతుందని పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టరు సి. కృష్ణారావు వెల్లడించారు.

పశుసంవర్ధక శాఖ, సాంప్రాజెక్టు సిబ్బంది సమన్వయం ప్రసంగించారు. పశువుల పరిస్థితి మెరుగుపరచడానికి వివిధ చర్యల విషయం ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు.

సంఘం అధ్యక్షుడు శాసన సభ్యుడు శ్రీ బి. సంజీవరెడ్డి కూడా ప్రసంగించారు.

అఖిలపక్ష కొండ నాయకుల సమావేశం

గౌహతి, సెప్టెంబర్ 13: అస్సాం పునర్విభజనకు సంబంధించిన ప్రభుత్వ పథకాల పరిశీలనకు 17వ తేదీ గారోహిల్స్ జిల్లా ప్రధాన కేంద్రం అయిన తురావద్ద అఖిలపక్ష కొండ నాయకుల సభ జరుగుతుంది.

సభ ఉన్నతాధికార నాయకుల ప్రత్యేక సమావేశంలో పై సమావేశం విషయం నిర్ణయం జరిగింది.

కృష్ణా పుష్కర యాత్రీకులకు ఒక శుభవార్త!
వ్యాపారాభివృద్ధి చక్కటి అవకాశం!
విజయవాడ బ్రహ్మానందరెడ్డి నగరులో
బ్రహాండమైన ఏర్పాట్లతో
కృష్ణా పుష్కర పారిశ్రామిక, సాంస్కృతిక, వ్యవసాయిక ఎగ్జిబిషన్
1968 అక్టోబరు 1 నుండి 31 వరకు
పతాకావిష్కరణ: శ్రీ కాసాని వెంకటరత్నంగారు, M. L. A.,
(ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు)
ప్రారంభకులు: గౌ॥ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు
(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)
అధ్యక్షులు: గౌ॥ శ్రీ బి. వి. గురుమూర్తిగారు
(ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి మంత్రి)



ప్రత్యేకాకర్షణలు:- అమెరికాలో తర్ఫీదు పొందిన సైంటిస్టు మాయా కుటీరం, * నూట్లాడే జపాన్ బొమ్మ, * టెలివిజన్ మొదలగు అనేక విధములైన సాంస్కృతిక, వినోద, విజ్ఞానదాయకములైన ప్రదర్శనలు.
ఇంకా కొద్ది స్టాలు మాత్రమే కలవు త్వరపడండి.
వివరములకు:
కె. రాజగోపాల్ ప్రసాద్ & కంపెనీ
నవరంగ్ థియేటర్ వద్ద విజయవాడ-2
గ్రామ్స్: 'EXHIBITION' ఫోన్: 6933
SUVARNA

బాల్ ప్రాంత్
జడ్డలకు
యదికరమైన టానిక్కు
1898నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100జి స్ట్రీట్ మదరాసు-17

ఏజంట్లు కావలెను

రు.255 విలువగల 3 బ్యాండ్ల, ఆల్ వరల్డ్, పోర్టబుల్ ESKO ట్రాన్సిస్టర్లకు ఏజెంట్లుకావలెను. సెట్‌ఒకటికి రు:85 కమిషన్ సులభమైన వాయిదా చెల్లింపుపై కాంపిల్ ట్రాన్సిస్టర్ లభించును. ఇంగ్లీషులో వ్రాయండి Mulk Raj Loomba, (204) Urdu Bazar, Delhi-6.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్‌సిస్టరు

రు. 320 విలువ గల ప్రపంచ ప్రఖ్యాత నేషనల్ టిక్స్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలకు రు. 10 వంతున చెల్లించి తక్షణ స్వాధీనతపై పొందండి. ప్రతి గ్రామమునకు మచ్చుతనమునకు పంపగలము. నేడే వ్రాయండి. TELE-CENTRE (APDM-10) P B 1484 Delhi-6.

వెంకటాపురం పంచాయతీ
టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, కైకలూరుతాలూకా, వెంకటాపురం గ్రామపంచాయితీ యేరియాలో రు. 10600/—లు ఎస్టిమేట్లు విలువగల ఆరు ఫిట్టరోడ్లు వేయుటకు వెంకటాపురం గ్రామపంచాయితీ కార్యనిర్వాహణాధికారిచే గాని వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేయబడిన టెండర్లు 20—9—68వ తేది సాయంత్రము 4 గంటలవరకు స్వీకరింపబడును. టెండర్లు అదే రోజు సాయంత్రము 4—30 గంటలకు హాజరైయుండబడ్డ వ్యక్తుల సమక్షమున తెరువబడును. టెండరు ధరభాన్తు తోపాటు మాటికి రు:5/— పాటు చెల్లించవలెను టెండరు షరతులు మరియు వివరములు ఆఫీసు నుండి పొందవచ్చును.

కార్యనిర్వాహక అధికారి,
వెంకటాపురం పంచాయితి.

వేలము అమ్మకము

తిరుపతిలో జె. పుక్కురాజ & కో. వద్ద తాకట్టు బంగారు వెండి నగలు, ఇత్తడి, రాగి సామానులు వగైరా 1968 సెప్టెంబరు 17వ తారీఖున సు: 1 గంటకు శ్రీ దయానందు కార్పొరేషన్‌వారి మూలమున తిరుపతి, 8/164 బజారు వీధిలో వేలం వేయబడును.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్ళల్లో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్టాల్ వెండర్లు కావలెను.

పూరు	జిల్లా
పెదకూరపాడు —	గుంటూరు
బొబ్బిలి —	శ్రీకాకుళం

మేనేజరు : ఆంధ్రపత్రిక

భుజబలపట్నం గ్రామపంచాయితీ
టెండరు నోటీసు

Roc. No. 63/68 Dt. 1-9-68

కైకలూరు తాలూకా భుజబలపట్నం గ్రామ పంచాయతీలో ఈ క్రింద తెలుపబడిన రోడ్డు పని పూర్తి చేయుటకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు ఈ క్రింది షరతులకు చేసినవారికిగాని, వారిచే అనుమతించబడిన ప్రతినిధికి గాని, తేది 20—9—68 పగలు 11—00 గంటలలోగా తెరువునట్లు దాఖలు చేయవలెను. దాఖలు కాబడిన టెండర్లు, హాజరు కాబడిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరుదారు, టెండరు ఫారమునకు రు.5% ధరావత్తు చెల్లించిన రశీదును జతపర్చవలయును. ధరావత్తు రశీదు లేని టెండర్లు, నియమిత కాలములో చేరని టెండర్లు స్వీకరించబడవు.

Note : ఇతర నిషయములు ఆఫీసు పని వేళలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	ఎస్టిమేటు
1.	జనరల్ రోడ్డునుండి సాసైటీ గోడవున్స్ వరకు మెటలు రోడ్డు వేయుట.	రు. 4350

అల్లూరి వెంకట రాఘవరాజు,
తేది 1—9—68 | సర్పంచి.

తిరుపతి మునిసిపాలిటీ
టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించిన పనులకు సీలుచేసిన టెండర్లు 28—9—68 తేది 4—00 గం లోపల మునిసిపల్ సెక్రెటరీవారికి ఇవ్వబడవచ్చును. ప్రతి టెండరు దాఖలు చేయుటకు ఖరీదు రూ 2—04 మునిసిపల్ ఖజానాలో 27—9—68 తేది లోపల చెల్లించి పొందవచ్చును ప్రతి టెండరుకు నాటి కెదురుగా కనుపరచిన డిపాజిట్టు కట్టి రసీదు జతపరచవలెను సదరు టెండర్లు ఆ రోజు సాయంత్రము 4—30 గం. టెండర్ల సమక్షములో తెరువబడును.

క్రమ నం.	పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తం	మొదటి డిపాజిటు మొత్తం	పని పూర్తి చేయు కాలము
1.	4" మందములో క్రొత్త వీధికి, తీర్థకట్ట నివాసంది బజారు వీధివరకు సిమెంటు రోడ్డు వేయుటకు.	19,300/—	482/—	4 నెలలు
2.	4" మందములో మిట్టవీధికి బజారు వీధి నుండి తీర్థకట్ట వీధి కలియువరకు సిమెంటు రోడ్డు వేయుటకు.	20,700/—	517/—	4 నెలలు
3.	6" మందములో గోవిందరాజుల స్వామి పుష్కరిణి తూర్పుగా సిమెంటు రోడ్డు వేయుటకు	20,000/—	500/—	4 నెలలు
4.	4" మందములో నున్నవ వీధికి సిమెంటు రోడ్డు వేయుటకు	19,500/—	487/—	4 నెలలు
5.	4" మందములో గోవిందరాజుల స్వామి సన్నిధి వీధికి సిమెంటురోడ్డు వేయుటకు.	11,400/—	285/—	4 నెలలు

(సం.) వి. వి. రాఘవరావు.
సెక్రెటరీ,
తిరుపతి మునిసిపాలిటీ.

చిక్‌మంగలూరు ఫారెస్ట్ డివిజన్

1968 అక్టోబరు 11 వ తేదీన కడూరు, గవర్నమెంటు టింబరు డిపోయందు నడుపబడు టింబరు వేలము అమ్మకములు

క్లోజ్ సేల్ నోటిఫికేషన్ నెం.A2-10-TAS-13/68 69వ.2-9-68

ఈ క్రింద తెలుపబడిన మచూరు పరిమాణములలో గల, గుండ్రని కలప, కోతకలప, స్లీపర్లు మరియు గడలు, కడూరు గవర్నమెంటు టింబరు డిపోలో, చిక్‌మగలూరు డివిజన్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరుచేగాని లేక యిందుకై వారి అధికారం పొందిన మరొక ఆఫీసరుచేగాని, బహిరంగవేలములో 1968 అక్టోబరు 11వ తేది (11—10—1968) న పురియు అనంతమైన మరుసటి దినములందు వేలములో విక్రయింపబడును. ఈ వేలములు ప్రతిదినము ఉ. 10 గంటలకు ప్రారంభమగును.

1. గుండ్రని కలప

వ. నెం.	రకము	దుంగల సంఖ్య	పరిమాణం ఘ॥మీ॥
1.	టేకు	75	34 M3
2.	నంది	235	134 M3
3.	టిటి	212	113 M3
4.	ఏదిగ	80	75 M3
5.	హలొన్ని	185	145 M3
6.	మద్ది	63	40 M3
	మొత్తం	850 దుంగలు	541 M3

2. గడలు 1427 టేకు గడలు
3. స్లీపర్లు తీసివేయబడిన జంబి & మద్ది) 1079 స్లీపర్లు
4. కోతకలప: జంబి & మద్ది - కోత పరిమాణము 3682.11 ఘ॥ అ॥

ఇదిగాక, సొమ్ము చెల్లించనివారెవరైన వున్నచో, వారికలపకూడ విక్రయింపబడును.

వేలం షరతుల వివరములు యథాప్రకారం వుండగలవు. సదరు వివరములను చిక్‌మగలూరు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు ఆఫీసునుండి, ఆఫీసు పనిదినములలో, పనివేళలలో పొందవచ్చును.

(సం) డి. జి. వీలీ,
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు,
చిక్‌మగలూరు డివిజన్.

పదప్రయోగంపై కాంగ్రెస్ మీమాంస

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: చెకోస్లొవాకియాలో సోవియట్ యూనియన్ చర్యను నిర్ణించడానికి "ఖండన" 'నిరసన'లన్న పదాలను ఉపయోగించడంలో గల తారతమ్యంపై నిన్న కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో కొద్ది సేపు చర్చ జరిగింది.

శ్రీ సి. బి. గుప్తా ఈ పదాల అర్థంలోని భేదాన్ని గుర్తిస్తూ, ఈ భేదాన్ని హిందీలో తెలియజేయడం ఎలాగని ప్రశ్నించారు.

హిందీ సాహిత్య వేత్తగా పేరుపొందిన శ్రీ కమలాపతి త్రిపాఠి మాట్లాడుతూ "ఖండన"ను "నింద" అనీ, "నిరసన"కు "ఖేదజనక్" అని ఉపయోగించవచ్చునని అన్నారు.

అయితే జనసామాన్యం దృష్టిలో ఏది మరింతశక్తివంతమైనదనేది ఆప్రతి సమాధానంలేని ప్రశ్నగా మిగిలిపోయింది.

"నిరసన" (డిప్లోర్)అనే ఇంగ్లీషు పదం "ఖండన" (కండెమ్) అనే పదం కన్నా శక్తివంతమైనదని శ్రీ అతుల్య ఘోష్ అభిప్రాయ పడ్డారు. మనం ఖండించే విషయాన్ని గురించే నిరసన తెలుపుతామని ఆయన వాదించారు.

కాంగ్రెస్ నిధుల సేకరణ అధికారం
ఎ ఐ సి. సి, పి సి సి. లకు పరిమితం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 : అఖిలభారత కాంగ్రెస్ సంఘం, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు మాత్రమే పార్టీకి నిధులను సమీకరించేయాలని, కార్యవర్గం నిన్న నిర్ణయించింది. నిధుల సేకరణకు ఈ సంఘాలు ఇతరులకు అధికారమివ్వవచ్చు. అయితే వారు ఎ.ఐ.సి.సి.కి గాని, పి.సి.సి. లకుగాని లెక్కలు చెప్పవలసి ఉంటుంది.

పార్టీ నిధులు, మామూలు ఖర్చు, నుద్యంతర ఎన్నికల ఖర్చులపై కార్యవర్గం చర్చ నిన్న ముగిసింది.

పార్టీ నిధులను గురించి నిన్న జరిగిన నిర్ణయం 1952 సార్వత్రిక ఎన్నికల సమయంలో జరిగిన నిర్ణయం పునరుద్ఘాటన.

ఇన్ని సంవత్సరాల కాలంలోను పార్టీ నిర్ణయం ఖచ్చితంగా అమలుపరచబడలేదని, ఎన్నికల ఖర్చులను గురించిగాని, నిధుల సేకరణ గురించిగాని ఎ.ఐ.సి.సి.కి లేదా పి.సి.సి లకు తెలియజేయడానికి అగ్ర నాయకులు శ్రద్ధ వహించలేదని సభ్యులు పేర్కొన్నారు.

వెనుకబడ్డ రాష్ట్రాలకు అధిక సహాయం

(1వ పేజీ తరువాయి)

లెలుపుతున్నాయి. అందులో రాష్ట్రాలు —రాజస్థాన్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళ—తలసరి ఆదాయం జాతీయ సగటు ఆదాయమైన 423 రూపాయలకన్నా తక్కువ వుంది.

ఆంధ్ర రవాణాశాఖమంత్రి డాక్టర్ వి. ఆర్. వి. రావు ఒక రాజీని ప్రతిపాదిస్తూ, వెనుకబడిన రాష్ట్రాలకు యిచ్చే 20 శాతం సహాయాన్ని, జాతీయాదాయం దామాషాలో పన్నుల కృషికి యిచ్చే 5 శాతంను వీలినంచేసి, ఈ రెండు పద్దులక్రింద దానిని సమానంగా విభజించాలని కోరారు. కాని యిది చాలా రాష్ట్రాల ప్రతినిధులను ఆమోదనీయం కాలేదు.

సమావేశం అంతంలో ఉపధ్యక్షుడు శ్రీ గాడ్గిల్ సభ్యుల సామూహికాభిప్రాయాన్ని క్లుప్తంగా ఈవిధంగా వివరించారు: "కేంద్రసహాయంలో 60 శాతం జనాభా ప్రాతిపదికగా పంపిణీ, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలకు 10 శాతం, పన్నులకృషి ప్రాతిపదికగా 10 శాతం, ప్రత్యేక కార్యక్రమాలకు 20 శాతం.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గాడ్గిల్ చెప్పిన దానితో విభేదించినట్లు తెలుస్తున్నది. సాయంత్రం సమావేశంలో ఆయన తిరిగి ఈ సమస్యను ప్రస్తావించవచ్చు.

గూఢచారి చర్యలకు పూర్ బానియా వంతం
ఉత్తర కొరియా బంధించిన అమెరికన్ నౌక విషయంలో వాషింగ్టన్ ఒప్పుకోలు

వాషింగ్టన్ సెప్టెంబర్ 13: సోవియట్ నౌకల విషయంలో గూఢచారి చర్యలు జరపడానికి, ఉత్తర కొరియా తీరం అవల ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా రహస్య సమాచారం సేకరణకు అమెరికా గూఢచారి నౌక ప్యూబ్లో నియోగించబడిందని, అమెరికా విదేశాంగ శాఖ నిన్న రాత్రి ప్రకటించింది.

జనవరి అయిదవ తేదీన, అంటే ఉత్తర కొరియా శతఘ్నినౌకలు ప్యూబ్లోను, దాని సిబ్బందిని స్వాధీనపరచుకొనడానికి కొద్ది రోజులుముందుగా ప్యూబ్లోకుపంపబడినరహస్య ఆదేశాల ప్రతిని రక్షణ శాఖ అనుమతితో విదేశాంగశాఖ విడుదలచేసింది.

విదేశీ తీరాలకు మూడు మైళ్ళదూరం వరకు గూఢచారి చర్యలు సాగించడానికి ప్యూబ్లోకు ఉత్తర్వులు యివ్వబడినవని ఉత్తర కొరియా తాజాగా చేసిన ఆరోపణలను ఖండించడమే ఈ పత్రం విడుదల ప్రధాన కారణం.

ప్యూబ్లో తమ ప్రాదేశిక జలాలను ఉల్లంఘించిందని ఉత్తర కొరియా వాదిస్తున్నది.

జనవరి అయిదున పంపిన ఉత్తర్వులు అందేసమయానికి ప్యూబ్లో జపాన్‌లోని సాగబూతో వుంది. జనవరి 8వ బరబరుబడేరెండు రోజుల తర్వాత ఉత్తర కొరియా తీరం చేరవలసిందని ఆ నౌకను ఆదేశించడం జరిగింది.

కార్యకలాపాలు జరుపవలసిన ప్రాంతానికి పోయేటప్పుడు సోవియట్ నౌకలు గుర్తించకుండా ఉండడానికి 'లాభకరమైన ప్రాంతాలలో తీవ్రతర కృషి జరుపవలసిం'దని ప్యూబ్లోకు ఆదేశ మివ్వబడింది.

దాని తర్వాత జనవరి 27వ ఉత్తర కొరియా తీరం వదలి, దక్షిణంగా ప్రయాణించి దక్షిణ కొరియా, జపాన్‌ల మధ్యగల గుషియా జలసంధి సోవియట్ నౌకల కోసం ఎదురు చూడవలసిందని ప్యూబ్లోను ఉత్తర్వు చేయడం జరిగింది.

సోవియట్ నౌకలుతో గట్టి సంబంధాలు నెలకొల్పుమన్న అనంతరం, ప్యూబ్లో ప్రతిరోజు అప్పటి పరిస్థితిపై నివేదిక పంపవలసి వుంటుంది.

పోటాలు తియడానికై సోవియట్ నౌకలకు రెండు వందల గజాల దూరంలోకి కొద్దిపాటి సేపు వెళ్ళవలసిందని, లేకపోతే కనీసం అయిదు వందల గజాల దూరంలో వుండవలసిందని ప్యూబ్లోను ఆదేశించడం జరిగింది.

నౌకలోవున్న లక్షణ ఆయుధాలను నల్పే నౌకలను అసాధారణమైన ఆసక్తి కలిగించనిరీతిన మూతవేసి పుంచవలసిందిగా కూడా ఆదేశించబడింది.

—:o:—

రాష్ట్రపతికి సింహళం ఆహ్వానం

కొలంబో, సెప్టెంబరు 13: గాంధీజయంతి సంవత్సరంలో సింహళం సందర్శించవలసిందని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌కు సింహళం ఆహ్వానించింది.

దుర్భిక్షప్రాంతాలకు కేంద్రం సహాయం
ఆంధ్ర ముఖ్యమంత్రికి ప్రధానమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:

ఆంధ్రలోని దుర్భిక్ష ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం వీలైనంత సహాయాన్ని చేయగలదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పునరుద్ఘాటించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంకాలం ప్రధానమంత్రిని కలిసికొని, రాష్ట్రంలోని దుర్భిక్షానికి సంబంధించిన పరిస్థితి పరిస్థితిని వివరించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య నేటి ఉదయం ప్రధానమంత్రిని కలిసికొని, యీసారి ప్రారంభంలో కురిసిన వర్షాలవల్ల, కొద్దిమేరకు కలిగినప్పటికీ, నుంచినీటికి, పంటలు పాడైపోవడానికి సంబంధించిన పరిస్థితులలో మార్పు ఏమీ లేదని వివరించారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి కేంద్రం తగిన సహాయం చేయాలనీ, మూతుల త్రవ్వకానికి వెంటనే రిగ్గులను సరఫరా చేయాలనీ ఆయన కోరారు.

పరిస్థితిని క్షుణ్ణంగా ముఖ్యమంత్రి వివరించారని ప్రధాని చెప్పారు. కేంద్రం వీలైన సహాయాన్ని అందా చేయగలదని ఆమె హామీ ఇచ్చారు.

ఈ నాలుగు రోజులూ ముఖ్యమంత్రి ఢిల్లీలో తిరికలేని కార్యక్రమాలతో పాల్గొంటున్నప్పటికీ, ఆయన కొన్ని యితర కార్యక్రమాలలోకూడా పాల్గొన్నారు. నిన్న మధ్యాహ్నం కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, క్రాతి మరో కేంద్రమంత్రి శ్రీ కె. కె. షా యిచ్చిన విందులలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈరోజు మధ్యాహ్నం యుగోస్లావియా రాయబారి డాక్టర్ వాడికోవ్ యువాలిన్, శ్రీ బ్రహ్మానందరెడ్డికి విందు చేశారు.

రేపు సాయంకాలం హైదరాబాదుకు బయలుదేరేలోగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉపప్రధాని శ్రీ మొరార్జీని కలిసికొంటారు.

విజయవాడ, సెప్టెంబర్ 13 : ఆదాయపన్ను శాఖ మూడవతరగతి సిబ్బంది సంఘం విజయవాడ విభాగం సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సాంబయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వి. కృష్ణకుమార్ ప్రసంగించారు. కనీస వేతనాల సమస్యపై సెప్టెంబర్ 19 న సమ్మె చేయాలని నిర్ణయించారు.

బెడపూడి హత్యకేసు :
అప్పారావు మరణం కరెంటు షాక్ వల్లనే రావచ్చు
పోస్టుమార్టం చెప్పినట్లు సంభవించిన దనడానికి ఆధారం లేదని డిఫెన్స్ వాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబరు 13 : మూడవ ముద్దాయి మేజిస్ట్రేటువద్ద చెప్పిన ఒప్పుదల స్టేటుమెంటు ప్రకారం అప్పారావు మరణం గాగిరింగ్ వల్ల సంభవించినట్లు కనిపిస్తోంది. కాని శవపరీక్ష చేసిన వైద్యాధికారి అటువంటి అభిప్రాయం ప్రకటించలేదు. పోస్టుమార్టం కూడా అటువంటి వాదనవేయలేదు అని ఈ రోజు ఇక్కడ బెడపూడి హత్యకేసు విచారణలో 21వరోజున 3,4,5 ముద్దాయిలతరఫున వాదిస్తున్న న్యాయవాది శ్రీ ఎం. బి. ఎస్. ఆర్. శర్మ తన ప్రతివాదనలో పేర్కొన్నారు.

శవం వద్ద 3వ ముద్దాయి ఉన్నంత మాత్రాన అదే నేరంలో పాల్గొన్నట్లు భావించడానికి వీలులేదని, అదే ఎన్నో సంవత్సరాలుగా ఆ ఇంట్లో ఉన్న కారణాన, ఆ సమయంలో అదే అక్కడ లేకపోతే నేరమవుతుంది గాని వుండటం నేరం కాదని ఆయన తన వాదనలో స్పష్టం చేశారు.

ఈ సందర్భంలో శవం వద్ద బకెటవ ముద్దాయి ఉండటానికి, 3వ ముద్దాయి ఉండటానికి వీలువలలో ఎంతో తేడా ఉందని, పేర్కొన్నారు. 3వ ముద్దాయి చేసిన ఒప్పుదల స్టేటుమెంటు 4, 5 ముద్దాయిలు ఒప్పుదల స్టేటుమెంటు పరస్పర విరుద్ధంగా ఉన్నదన్నారు. ఈ మూడింటిలో ఏ ఒక్కటీ నిజం కాదని తేలిపోయిందని వాదించారు.

శవ పరీక్ష చేసిన వైద్యాధికారి ఇక్కడచెప్పిన దానికి, తమ రిపోర్టులోను, కోర్టులోను చెప్పిన దానికి భిన్నంగా ఉన్నదని, ఎవరో రొమ్ములపర కూర్చుని గట్టిగా వత్తి ఉండాని మొట్టమొదట సరిగా ఇక్కడ సాక్ష్యంలో ఆయన ప్రకటించారని చెప్పారు. ఆయన ఈ మరణం గురించి ప్రకటించిన అభిప్రాయం, బక్క కరంటుషాకు వల్ల సంభవించిన మరణానికి గాక ఇతర రకాల మరణాలన్నింటికి వర్తిస్తుందని, తాముకరంటు షాకు వల్ల మరణం సంభవించిన దనడం వల్ల ఆ వైద్యాధికారి కాదంటున్నట్లు తోస్తోంది అని వాదించారు.

అంతకు ముందు తన ప్రతిపాదన కొనసాగించిన 1, 2, 6 ముద్దాయిల న్యాయవాది శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు తన వాదనలో అప్పారావు మరణం ఎలా సంభవించిందో తాము గాని ప్రాసిక్యూషన్‌గాని నిర్ధారణగా చెప్పలేకుండా ఉన్నామని, అయితే ప్రాసిక్యూషన్ చెప్పినట్లుగా మరణం సంభవించింది అని చెప్పడానికి తగిన సాక్ష్యాధారాలు లేవు అన్నారు. మరణం బహుశా కరంటు షాకు వల్లనే జరిగి ఉంటుందని ఇప్పటి వరకు తాము గత కాలంలో తెలిపిన అభిప్రాయం పేర్కొన్నారు.

1వ ముద్దాయి మంగాయమ్మ ఇంట్లో కరంటు తీగెగి పడిపోయిన తరువాత గోడలకు మిగిలి ఉన్న తీగలలో కొంత భాగాన్ని పరీక్షకోసం పంపిన ముక్కలు, ఇప్పుడు కోర్టులో చూపబడిన ముక్కలు ఒకటేనని, వాటికి సంబంధం మార్చి ఇవి చూపిస్తున్నారని ఆరోపించారు.

1, 2, 6 ముద్దాయిల మీద సాక్ష్యం అంతా అబద్ధం, పరస్పర విరుద్ధం అని, కేవలం శవం ఒకరి ఇంట్లో ఉండటం వల్ల ఆ ఇంట్లోని వారు నేరస్థులు అని గాని, లేక శవం వద్ద ఉన్న వారందరు నేరస్థులని చెప్పడానికి వీలులేదని చెప్పి తమ వాదనను సమర్థించుకోడానికి అనేక తీర్పులను ఉదహరించి కేవలం దురుద్దేశంతోనే 6వముద్దాయిని ఈ నేరంలో భాగస్థులుగా చేశారని, అతడు అల్లుడుబాకీ ఈ నేరం సందర్భంలో ప్రవేశ్తి తేవడం కేవలం దురుద్దేశ్యంతో పోరాడ్డాడని ఆయనింద పాలుచేసి ఆయనను ఈ నేరంలో ఇరికించడానికే అని అన్నారు. ఈ కేసు విషయంలో జరిగిన దర్యాప్తు చాలా లోపభూయిష్టంగా ఉందని ఈ ముద్దాయిలను నేరస్థులుగా శిక్షించడానికి తగిన సాక్ష్యాధారాలు లేవని వాదించారు.

ఇంతటితో ఈ రోజు ఈ కేసు విచారణ పూర్తి అయింది. ఏప్రిల్ సోమవారానికి వాయిదా పడింది.

హైదరాబాదు, సెప్టెంబరు 13 : రాజా రామచంద్రారెడ్డి నేడు హైదరాబాద్ నుంచి జిల్లా పరిషత్ సమావేశానికి మెదక్‌కు కారులో మొత్తం తండగా, పట్టణ చెరువు దగ్గర ఒక లారీకి ఢీకొని దెబ్బలతో గాంధి ఆసుపత్రిలో చేర్చబడ్డారు. వారికి బలమైన దెబ్బలు తగిలినట్లు తెలుస్తోంది.

ఉద్యోగావసరాలకు తగినట్లు విద్యావిధానంలో మార్పు
కేంద్ర విద్యామంత్రి త్రిగుణసేన్ సూచన: దుబారా నివారించాలని హెచ్చరిక

కాలికట్, సెప్టెంబర్ 13:

ప్రస్తుత విద్యా విధానాన్ని విమర్శనాదృష్టితో పరిశీలించేందుకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలనీ, విశ్వవిద్యాలయ విద్యలో ప్రస్తుతి దుబారాను నివారించి ఈ విద్యను నిర్దిష్టలక్ష్యాల సాధనకు చేయవలసినదిగా కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ కోరారు.

కేరళలో రెండవ విశ్వవిద్యాలయమైన కాలికట్ విశ్వవిద్యాలయానికి నేడు డాక్టర్ సేన్ ప్రారంభోత్సవం జరుపుతూ, విద్యావిధానాన్ని ఉద్యోగావసరాలకు సీలుగా సవరించడానికిగాను పట్టభద్రులైనవారు పొందిన శిక్షణను గురించి పరిశీలన జరపడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగులుగాను, నిరుద్యోగులుగాను ఉన్న పట్టభద్రులను పరిశీలించాలని ఆయన కోరారు.

విశ్వవిద్యాలయ కోర్సులకు మంచి ప్రమాణాలు, ఉపయోగాలను గురించి కూడా యీ విభాగాలు పరిశీలించవచ్చు. వివిధరకాల నైపుణ్యాలను అలవరచడానికి అమలు చేయవలసిన పలువిధాల పద్ధతులను కూడా యీ విభాగాలు పరిశీలించవచ్చు.

ఈ ప్రత్యేక విభాగాల పాత్రను డాక్టర్ సేన్ వివరిస్తూ ఇవి పరిశోధనను ప్రయోజనాలలో ముడిపెట్టగల వన్నారు. పరిశోధనల ఫలితాలు వెంటనే బోధనావిభాగాల వారికి అందుబాటులో ఉండాలనీ, అందువల్ల సదా విద్యాసం పెంపొందగలదనీ అన్నారు.

ప్రత్యేక విభాగాలచేసే సూచనలను విద్యాశాఖ విభాగాలద్వారా అమలు చేయాలని విద్యామంత్రి కోరారు.

కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం ద్వారా విశ్వ విద్యాలయాన్ని అభివృద్ధి చేయడానికి విద్యావేత్తలు పరిపాలనాధికారులు ప్రభుత్వ ప్రయివేటు రంగాల యజమానులు ప్రముఖ పరిశ్రమల నేతృత్వంలో ఒకసంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కాలికట్ విశ్వ విద్యాలయానికి డాక్టర్ సేన్ సూచించారు.

విశ్వవిద్యాలయాలు రోజులు పేర్కొంటూ అని యిప్పటికి పాత బ్రిటిష్ పద్ధతులలోనే నేరుగా ఉండడం నిరర్థకరమనీ, యీ సంస్థలను ప్రజల ఏవాలా విడనాడింపనీ, అన్నారు.

సాంకేతిక విశ్వ విద్యాలయాలు, ఇతర ఎత్తి బోధనలను అప్పుడు తగిన స్థానం లేదన్నారు.

పట్టుకాల శిక్షణపైన విద్యార్థులకు సరియైన అవగాహనగాను, లెక్కని తక్కువగాను ఇర్పుచేస్తున్నారని విద్యావేత్తలు చాలా మంది భావిస్తున్నారనీ, సమస్త విశ్వవిద్యాలయ కార్యక్రమాలలో తెలివి తేటలకు కొంత సంబంధం ఉండవచ్చుకాని విద్యార్థులహార్దికమైన సంబంధమేమీ లేదన్నారు. విజ్ఞానార్జనపై విద్యార్థులకు ఆసక్తి కలుగజేసే వాతావరణమేమీ విశ్వవిద్యాలయాలలో లేదన్నారు.

మన విద్యార్థులకు భావనా సంబంధమైన శిక్షణ ఏమీ లేదనీ, ఆలోచన లేకుండా నేర్చుకొనడం శుద్ధ దండుగ అనీ అన్నారు.

స్థానిక, ప్రాంతీయ జాతీయావసరాలను తీర్చడానికి విశ్వవిద్యాలయాలు పూనుకోవాలన్నారు.

శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాల అభివృద్ధికి కేవలం నోటితో సానుభూతిని వ్యక్తం చేయడం చాలదన్నారు.

దేశంలో విద్యపై ఖర్చు 1950లో రు 110 కోట్లు కాగా, 1968లో యిది రు: 612 కోట్లకు పెరిగిందనీ, కాని యీ ఖర్చుకు తగిన ప్రతిఫలాన్ని సాధించడం లేదనీ అన్నారు.

మనదేశంలోని పట్టభద్రులు పొందే శిక్షణకు ఉద్యోగాలలో ఎనికి సంబంధం లేకుండా ఉన్నదన్నారు. నిరుద్యోగులుగా ఉన్న పట్టభద్రులలో చాలా మంది గుమాస్తాలకు తప్ప పనికిరారనీ, ఆ పదవులకు డిగ్రీలు అనవసరమనీ అన్నారు.

ప్రాంతీయ, జాతీయ స్థాయిలోగల ఉద్యోగ అవకాశాలను విశ్వవిద్యాలయాలు పరిగణనలోనికి తీసుకోవాలన్నారు.

విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయ సంఘం అధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. కొఠారి సందేశం పంపుతూ ప్రజలకు విశ్వ విద్యాలయాలు చేసే సహాయంపైన, విశ్వ విద్యాలయాలకు ప్రభుత్వము, ప్రజలు చేసే సహాయం పైనా దేశ భవిష్యత్తు చాలా పరకు ఆధారపడి ఉన్నదన్నారు.

శాసనసభ సమావేశానికి
సి. వి. రావు విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబర్ 13— రాష్ట్రంలో నిర్వహిస్తున్న అన్నప్రక్షాళన పరిశీలించి పర్యవసించడానికి శాసన సభ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని సభ్యుల సంక్షేమ శ్రీ బ్రహ్మానందరెడ్డికి శాసన సభ్యుడు శ్రీ సి. వి. రావు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం ఇంతవరకు చేపట్టిన సహాయ కార్యక్రమాలు చాల తక్కువగా ఉన్నాయన్నారు

అవసరాల ప్రాతిపదికగా వేతనాలు సమంజసమే
ప్రభుత్వం ఒప్పుకోలు : కాని యుండుగా వస్తువుల కొరత తీరాలని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:

అవసరాల ప్రాతిపదికగా కనీస వేతనం ఉండాలన్న కోర్కె సమంజసమైనదేనని ప్రభుత్వం సమర్థించింది. కాని జీవితావసర వస్తువుల సరఫరా పరిమితిగా ఉన్న దృష్ట్యా కేవలం వేతనాలను అధికం చేయడంవల్ల ప్రయోజనం ఉండదని నిన్న ప్రభుత్వం జారీచేసిన ఒక కరపత్రంలో పేర్కొన్నారు.

ఈ కరపత్రంలో ఇంకా ఇలా పేర్కొన్నారు: "అవసరాలను—పాలు, గుడ్లు, నివాసం మొదలైనవాటిని—కొనుక్కునేందుకు తగిన వేతనం ఇవ్వాలని కోరుతున్నారు. కాని యీ వస్తువులు తగినన్ని సరఫరా కానప్పుడు—ఇప్పుడు తగినన్ని లేవుకూడా—వేతనాలను హెచ్చించినంతలో వాటిని కొనడం సాధ్యం కాదు. తగినంత సరఫరాలేనిదృష్ట్యా, వేతనాలను హెచ్చిస్తే, ధరలు మాత్రం పెరుగుతాయి.

పైగా, వేతనాలను హెచ్చించడంవల్ల ఆ ప్రయోజనం పొందేవారు మాత్రం మరికొన్ని వస్తువులను కొనుక్కోవచ్చు. కాని ధరలు పెరుగుదలవల్ల సమాజంలో సెస్థవెనెజారిటీ దెబ్బతింటుంది

సెప్టెంబర్ 19న సమ్మెకు సన్నాహాలు

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సంఘాలకు కార్యాచరణ మండలి ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13— దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో జరిపిన సంప్రతింపులు విఫలమయ్యాయని, అందువల్ల సెప్టెంబర్ 19వ తేదీన సమ్మెను జయప్రదం చేయడానికి సన్నాహాలను తీవ్రతరం చేయాలని కేంద్రప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి వివిధ సిబ్బంది సంఘాలకు నిన్న సాయంకాలం ఆదేశించింది.

శ్రీ గయానుదీన్, డి. వెంకటేశ్వరరావు కూడా మాట్లాడారు. నేడు ఢిల్లీవరంలో పూరేగింపులో పాల్గొంటామన్నారు.

శ్రీ సి. హెచ్. మురళీధరావు మండలి సమర్థుగా నేతృత్వం వహించారు.

విద్యావంతుడు — రాష్ట్రపతి బహుమతిపొందిన శ్రీ కొడాలి వెంకట సుబ్బారావు. (వీరు కృష్ణాజిల్లా ఆకుమర్రు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్తు హైస్కూళ్లలో పనిచేస్తున్నారు)

జ్ఞానయ్య ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13 : కేంద్ర ప్రభుత్వ దృక్పథం మారితే తప్ప, దేశంలో ఉన్న అయిదు లక్షల మంది తంతి, తపాల ఉద్యోగులు 19వ తేదీన ఎట్టి పరిస్థితులలోనైనా సమ్మె జరపడం ఖాయం.

ఈ విషయాన్ని తంతి, తపాల ఉద్యోగుల జాతీయ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ టి. జ్ఞానయ్య నిన్న మధ్యాహ్నం ఇక్కడ స్పష్టం చేశారు.

ఈ సమ్మె నిర్ణయానికి వ్యతిరేకంగా తంతి, తపాల ఉద్యోగులు ఎవరు ప్రకటన చేసినప్పటికీ వారిని ఉద్యోగులు విశ్వసించకూడదని కూడా శ్రీ జ్ఞానయ్య కోరారు.

తంతి, తపాల ఉద్యోగులకు సంబంధించి తాము ప్రాతినిధ్యంవహిస్తున్న సంఘంఒక్కటే మాత్రమే దేశంలో ప్రభుత్వం గుర్తించిన సంఘమని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెల విషయంలో ఏర్పడిన సంప్రతింపుల సమిష్టి సంఘంలో ఉన్న ప్రభుత్వ పక్ష ప్రతినిధులు, ఉద్యోగుల పక్ష ప్రతినిధుల మధ్యన నిన్న మధ్యాహ్నం ఢిల్లీలో మరొక మారు చర్చలు జరుగ వలసి ఉన్నది. అందులో తంతి, తపాల ఉద్యోగుల తరఫున పాల్గొన వలసి ఉన్న శ్రీ జ్ఞానయ్య ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ "ఈ చర్చలలో నాకు విశ్వాసంపోయింది. ఇవి ప్రభుత్వానికి నిత్య కృత్యాలుగా తయారైనాయి," అని అన్నారు

ప్రస్తుత జీవనవేతనాలను దృష్టిలో ఉంచుకుని కనీస భత్యం నిర్ణయించాలన్న తమ ప్రధాన కోరికపైన ప్రభుత్వం వ్యాయమైన ఒక నిర్ణయాన్ని తీసుకుంటే తప్ప, నిన్న జరుగనున్న చర్చలుకూడా సానుభూతిలేని దృక్పథాభిప్రాయంతో తాము ఉన్నామని ఆయన చెప్పారు.

జాతీయ కార్మిక మండలి ఈ కోర్కెను జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం పదేపదే చెప్పడం వాస్తవానికుద్దమని ఆయన అన్నారు ఇదినిజమైతే ఉంటే కేంద్రప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగుల ప్రతినిధులతో సంప్రతింపులు జరుపవలసిన అవసరం ఏమి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

ఒక ప్రభుత్వానికి జవాబిస్తూ, తమ కోర్కెలు అంగీకరిస్తే సాలీనా ప్రభుత్వానికి అదనంగా 200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడిందని ప్రభుత్వం అంతమేరకు ప్రస్తుత పరిస్థితులలో భరించలేకపోతే, కనీసం ఎంత వరకు భరించగలదో ఎందుకు చెప్పడం లేదని శ్రీ జ్ఞానయ్య అడిగారు.

ప్రస్తుత జీవన పరిస్థితుల దృష్ట్యా తంతి, తపాల ఉద్యోగులకు కనీస భత్యం 200 రూపాయలు నిర్ణయించవలసిందిగా తాము కోరుతున్నామని అన్నారు

ఉద్యోగుల సమ్మె జరుపడం తప్పనిసరి అయితే, సమ్మెను ఉపేదిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వచ్చిన పత్రికా వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆదే ప్రభుత్వ నిర్మయమే [illegible] దాని ఉల్లంఘిస్తే దానికి కూడా తాము వెనుకంజ వేయమని శ్రీ జ్ఞానయ్య స్పష్టం చేశారు.

సమ్మెలో పాల్గొనే వారిపైన ఎలాంటి చర్యలకు పూనుకుంటే, ఉద్యోగులు నిర్ణీత కాల పరిమితికి తోబడిన(వర్క్ టు రూల్)మాత్రమే పని చేయగలరని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చర్యలకు జవాబు చెప్పడానికి ఇది సమయమైనా, శాంతియుతమైన పద్ధతి అని ఆయన అన్నారు.

మూడవ వేతనసిద్ధాంతాన్ని మండలి నియామకాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఈ మండలి ఏర్పాటువలన తాము ఇంత కాలంగా కోరుతున్న కోర్కెలన్నీ త్రోసివేయబడతాయని ఆయన చెప్పారు

తమ కోర్కెలు మూడు, నాలుగు మాత్రమే ఉన్నప్పుడు అవి చెల్లవంటే, ఉద్యోగుల పని నిబంధనలను అన్నింటిని పరిశీలించే వేతన నిర్ణాయక మండలులు ఏర్పాటు చేయడం తగదని ఆయన అన్నారు

అదీగాక, 1967 జనవరిలో సమిష్టి సంప్రతింపుల సంఘ అధ్యక్షుడు(కేంద్రమంత్రి వర్గ కార్యదర్శి) మండలి సమావేశంలో మాట్లాడుతూ, ఉద్యోగులను సంప్రతించకుండా,వేతన మండలులు ఏర్పాటు జరుగబోదని హామీ ఇచ్చారని,ఇప్పుడు మూడవ మండలి నియామకం ఆ హామీని ఉల్లంఘిస్తున్నదని శ్రీ జ్ఞానయ్య వాక్కి చెప్పారు.

ఆకివీడులో తంతి తపాలా ఉద్యోగుల సభ

ఆకివీడు, సెప్టెంబర్ 13—స్థానిక పోస్టాఫీసులో జరిగిన తంతి తపాలా ఉద్యోగుల సభకు సబ్ పోస్టుమాస్టర్ శ్రీ కె. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. భీమవరం కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, 19వ తేదీన జరుగు సమ్మెను జయప్రదం చేయవలసినదని కోరారు. సమ్మె ధర్మబద్ధమైనదని అంటూ, ప్రభుత్వం అవలంబించుతున్న వైఖరిపట్ల విరక్తిని తెలిపారు.

ప్రజాహిత కార్యక్రమాల నిర్వహణ

విజయవాడ లయన్స్‌క్లబ్ పృథమ: శ్రీ దామోదరపాయ్ ప్రశంస

విజయవాడ, సెప్టెంబరు 13 : ఆరవస్ 304 ఎన్ 2 జిల్లా గవర్నర్ శ్రీ పి. దామోదరపాయ్ భద్రకు ఎన్నిక సందర్భంగా ఆయన గౌరవార్థం నిన్న సాయంత్రం స్థానిక లైన్ మల్లార్ల హాలులో విజయవాడ లయన్స్ క్లబ్ సమావేశం జరిగింది.

ఈ సభలో శ్రీ పాయ్ మాట్లాడుతూ, విద్యాభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి, సేవా లక్ష్యంతో కృషి చేయడం ఈ లయన్స్ క్లబ్ లక్ష్యమని, స్థానిక క్లబ్ ఈ విషయంలో చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. సేవాతత్పరతతో ఈ క్లబ్ కార్యక్రమాలు ఇంకా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు.

సభకు స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ పి. నారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ పి. ఎస్. ఆర్. శాస్త్రి ప్రార్థనతో సమావేశం ప్రారంభ మయింది. శ్రీ చిరంజీవి రావు ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

కార్యదర్శి శ్రీ టి. ఎస్. పంచాల్ నివేదిక సమర్పిస్తూ, ఈ క్లబ్ గత 10 సంవత్సరాలుగా చేపించిన ప్రగతిని వివరించారు. వివిధ ప్రజాహిత కార్యక్రమాల కోసం ఇంత వరకు ఈ క్లబ్ 120 వేల రూపాయలు ఖర్చు పెట్టిందని ఆయన తెలిపారు.

శ్రీమతి నిర్మలా రంగారావు 'లయెనెడ్ క్లబ్' తరఫున నివేదిక సమర్పించారు.

శ్రీ పి. నారాయణరావు అధ్యక్షోపన్యాసమిస్తూ, గుజరాత్ వరద బాధితులకోసం ఈ క్లబ్ విరాళం పంపడానికి నిశ్చయించి, మొదటి దపా 600 రూపాయలు పంపుతున్నట్టు తెలిపారు.

విజయవాడలో ఎచ్చే మాసంలో జరగనున్న కృష్ణా పుష్కరాల సందర్భంగా పేదల నిర్మాణానికి, గట్టు పై విద్యుద్దీపాలంకరణకు ఈ క్లబ్ 3400 రూపాయలు విరాళమిస్తూన్నట్టు లయన ప్రకటించారు.

శ్రీ హరికిషన్ సందేశాలు చదివారు. శ్రీయుత్ సుబ్బారావు, పారియా, భోజారావు, మణి ఎ. వై. సభలో ప్రసంగించారు.

శ్రీ [illegible] ప్రవాశంలో గవర్నర్ దామోదరరావు బహుమతులు కండిషన్స్ తెలిపారు. శ్రీ రాయ్‌కి,జిల్లా కాబినెట్ కార్యదర్శి శ్రీ పారియాలు క్లబ్ తరఫున బహుమతులు అందజేయబడినవి. కార్యదర్శి శ్రీ పంచాల్ పంచన సమర్పణ చేశారు. ఆనందకరం విందు జరిగింది.

ఎన్నికల చట్టాల సవరణ

పార్లమెంటుకు ఎన్నికలకమిషన్ సిఫారసు

చండీగఢ్, సెప్టెంబర్ 13— వోటర్ల జాబితాలను నిరంతరం సవరించడానికి వీలు కల్పించడంకోసం ప్రస్తుతం అమలులోవున్న ఎన్నికల చట్టాలను సవరించవలసిందిగా ఎన్నికల కమిషన్ పార్లమెంటుకు సిఫారసు చేయదలచింది.

ఖాళీ ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి. సేన్ వర్మ ఈ విషయాన్ని విలేకరులకు తెలియజేస్తూ, సార్వత్రిక ఎన్నికలు, లేదా మధ్యంతరపు ఎన్నికలు దగ్గరపడినప్పుడు వోటర్ల జాబితాలను సవరించే ఖర్చుని తగ్గించడానికి చాలాకాలం తీసుకొంటున్నదని అన్నారు.

తీసుకొని గాడలచిన సవరణ క్రింద 21 సంవత్సరాలు నిండిన ఏ వ్యక్తి అయినా వోటరుగా నమోదు కావడానికి నేరుగా ఎన్నికల కమిషన్‌కి దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన చెప్పారు.

—:o:—

జువాఘడ్‌లో లాఠీఛార్జి

జునాఘడ్, సెప్టెంబర్ 13—వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపనకోసం జరుగుతున్న ఆందోళన సందర్భంగా నిన్న ఇక్కడ తిరిగి గృహదహనాలకు యత్నం జరిగింది. ఆదం రాళ్ళు రువ్విన సంఘటనలు కూడా సంభవించాయి. అల్లరి మూకలను చెదరగొట్టడానికి పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు.

బీహార్ కాంగ్రెస్‌లో మళ్ళీ కలతలు

పి. సి. సి. కార్యవర్గం, ఎన్నికల సంఘాల నుంచి ప్రత్యర్థివర్గంవారి రాజీనామా

పాట్నా, సెప్టెంబర్ 13: బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గంలోను, ప్రదేశ్ ఎన్నికల సంఘంలోను పుట్టి ప్రత్యర్థి వర్గం సభ్యులు నిన్న ఐదారుమంది రాజీనామా చేశారు.

ఈ రెండు సంఘాలలోను తమవర్గం ప్రాతినిధ్యం విషయమై పి. సి. సి. అధ్యక్షుడు చేసిన వాగ్దానం అమలు జరగనందుకు నిరసనగా వారు ఈ చర్యను తీసుకున్నారు. ప్రత్యర్థి వర్గం తరఫున పి. సి. సి. కార్యవర్గం సభ్యునిగా మూడు రోజుల క్రితమే నామినేటు కాబడిన శ్రీ ప్రభునాథ్ తివారీ యు. ఎన్.ఐ. విలేఖరితో మాట్లాడుతూ, రాజీనామా పత్రాలను పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. సి. శర్మకు, రాష్ట్ర సహకార ప్రధాన మంత్రికి, కాంగ్రెస్ అధ్యక్షునికి పంపించామని చెప్పారు.

పి. సి. సి. కార్యవర్గంలో ఈ క్రిందివారు ప్రత్యర్థివర్గం సభ్యులుగా వున్నారు. శ్రీయుతులు రాజేంద్ర మిశ్రా, ఎ. క్యు. అన్సారీ, ప్రభునాథ్ తివారీ, దరోగా ప్రసాద్‌రాయ్, కమల్‌నాథ్ తివారీ, బిన్ రాజేశ్వరీ సరోజ్‌దాస్. ఎన్నికల సంఘంలో శ్రీ రాజేంద్ర మిశ్రా, శ్రీ ఎ. క్యు. తివారీలు ప్రత్యర్థి పక్షానికి చెందినవారు.

అవసరమైతే కోటియా గ్రామాల వివాదం సుప్రీంకోర్టుకు నివేదన

ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయం: చవాన్‌తో చర్చల అనంతరం సింగ్‌దేవ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:

ఒరిస్సా – ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని కోటియా గ్రామాల వివాదం సామరస్యపూర్వకంగా పరిష్కారం కావడం సాధ్యంకానిపక్షంలో, ఈ వివాదంపై సుప్రీంకోర్టు తీర్పును కోరాలని ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ నిన్న ఇక్కడ ఈ విషయాన్ని ప్రకటించారు.

శ్రీ సింగ్‌దేవ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కోటియా గ్రామాల వివాదం గురించి హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో ఇష్టాగోష్ఠిగా చర్చించిన అనంతరం శ్రీ సింగ్‌దేవ్ పై ప్రకటన చేశారు.

కోటియా గ్రామాలు 19 గ్రామాలు వున్నాయి. సాంతభాషను కలిగివుండి, అటు తెలుగు, ఇటు ఒరియా మాట్లాడే 1500 మంది గిరిజనులు ఈ గ్రామాలలో నివసిస్తున్నారు.

రెండు సంవత్సరాల క్రితం ఆంధ్ర, ఒరిస్సా అధికారులు ఈ గ్రామీణులను తమతమవోటర్ల జాబితాలలో చేర్చారు. గ్రామీణులు ఆంధ్ర, ఒరిస్సా, శాసన సభల స్థానాలకు జరిగిన ఎన్నికలలో వోటు చేశారు. (యు. ఎన్. ఐ.)

—:o:—

రైళ్ళలో అలారం గొలుసు లాగిన సంఘటనలు

చాలా వరకు అసందర్భమని వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 13—దక్షిణ మధ్య రైల్వేలో రైళ్ళు ప్రయాణం చేస్తున్న సమయంలో అలారం గొలుసు లాగిన సంఘటనలు చాలావరకు నిరుద్దేశంగానో జరిగినట్లేనని పరిశీలన ద్వారా వెల్లడైంది.

ఈ సంఘటనల మొత్తంలో తెలుగు రాష్ట్రమే సమంజసమైనదని పేర్కొనబడింది.

గత జూలైలో జరిగిన 580 సంఘటనలలోను, 572 సక్రమమైన కారణాలతో జరుగలేదు.

ఇలాంటి దుష్టుర్యలు గత యేడాదినుంచి పెచ్చరిల్లినవి. 1967 లో 405 సార్లు గొలుసులాగిన సంఘటనలలో 382 కేసులు సమంజసమైనవని కానవచ్చినట్లు రైల్వే వర్గాలలో పేర్కొన్నారు.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సభ్యుల రాజీనామా

పాట్నా, సెప్టెంబర్ 13: బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గంలోను, ప్రదేశ్ ఎన్నికల సంఘంలోను పుట్టి ప్రత్యర్థివర్గం సభ్యులు నిన్న ఐదారుమంది రాజీనామా చేశారు.

ఈ రెండు సంఘాలలోను తమవర్గం ప్రాతినిధ్యం విషయమై పి. సి. సి. అధ్యక్షుడు చేసిన వాగ్దానం అమలు జరగనందుకు నిరసనగా వారు ఈ చర్యను తీసుకున్నారు. ప్రత్యర్థి వర్గం తరఫున పి. సి. సి. కార్యవర్గం సభ్యునిగా మూడు రోజుల క్రితమే నామినేటు కాబడిన శ్రీ ప్రభునాథ్ తివారీ యు. ఎన్.ఐ. విలేఖరితో మాట్లాడుతూ, రాజీనామా పత్రాలను పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. సి. శర్మకు, రాష్ట్ర సహకార ప్రధాన మంత్రికి, కాంగ్రెస్ అధ్యక్షునికి పంపించామని చెప్పారు.

పి. సి. సి. కార్యవర్గంలో ఈ క్రిందివారు ప్రత్యర్థివర్గం సభ్యులుగా వున్నారు. శ్రీయుతులు రాజేంద్ర మిశ్రా, ఎ. క్యు. అన్సారీ, ప్రభునాథ్ తివారీ, దరోగా ప్రసాద్‌రాయ్, కమల్‌నాథ్ తివారీ, బిన్ రాజేశ్వరీ సరోజ్‌దాస్. ఎన్నికల సంఘంలో శ్రీ రాజేంద్ర మిశ్రా, శ్రీ ఎ. క్యు. తివారీలు ప్రత్యర్థి పక్షానికి చెందినవారు.

పాండిచ్చేరి ప్రతిపక్షం అక్రమాలు

రాజీనామా లేఖలో ముఖ్యమంత్రి వివరణ

పాండిచ్చేరి, సెప్టెంబర్ 12 : పాండిచ్చేరి కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా రాష్ట్రపతి ఆమోదించేవరకు పదవిలో ఉండవలసిందని ముఖ్యమంత్రి శ్రీ వెంకటసుబ్బ రెడ్డియార్‌ను లెఫ్టినెంటు గవర్నర్ కోరారని మొన్న అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడింది.

ప్రతిపక్షమైన యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నలుగురు కాంగ్రెసు సభ్యులను 'ఎత్తుకుపోవడం లగన్చు 20 మంది నారిని అజ్ఞాతవాసంలో ఉంచడంవంటి ప్రజాస్వామ్య సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలను సాగిస్తున్నందున ఈ శాసనసభ్యులు ఇంత వరకు రాజధానికి తిరిగి రానందున మంత్రి వర్గాన్ని కొనసాగించడం తమకు సాధ్యంకాదని, అందువల్ల రాజీనామా సమర్పిస్తున్నామని శ్రీ రెడ్డియార్ తమ రాజీనామా లేఖలో వివరించారు.

—:o:—

జిరిహజేక్ రాజీనామా

చెక్ విదేశాంగమంత్రి

ప్రాగ్, సెప్టెంబర్13—చెకోస్లొవాకియా విదేశాంగ మంత్రి జిరిహజేక్ నిన్న రాజీనామా చేసినట్టు, అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

సోవియెట్ ఉప్యేత నిశితంగా విమర్శించబడిన శ్రీహజేక్ మరో పదవిలో మంత్రి వర్గంలోనే వుంటారో లేదో తెలియలేదు.

—:o:—

సముద్రంపాలయినారనుకున్న జాలరుల ఆగమనం

విజయవాడ, సెప్టెంబర్ 13- మూడు రోజుల క్రితం బంగాళా ఖాతంలో మూడు నాటు పడవలలో వెళ్లి, గల్లంతయినారనుకున్న 24 మంది జాలరులు గంటూరు జిల్లా నిజాం పట్నం వద్ద క్షేమంగా సముద్ర తీరాన్ని మంగళవారం రాత్రి చేరారు. వారు సెనగాలలో చిక్కుకున్నారట.

మధ్యప్రదేశ్ ప్రయివరీస్కూళ్లకు చాపల కొనుగోలులో అవినీతి

విద్యామంత్రి రాజీనామా చేయాలని అసెంబ్లీలో ప్రతిపక్షం పట్టుదల

భోపాల్, సెప్టెంబరు 13 : ప్రయివరీ పాఠశాలలకు చాపలను కొనుగోలు చేసే వ్యవహారంలోని అవకతవకలు వెల్లడైన దృష్ట్యా మధ్యప్రదేశ్ విద్యామంత్రి శ్రీ డి. యస్. గుప్తా రాజీనామా చేయాలి అంటూ, అసెంబ్లీలో మొన్న ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. "చాపల తతంగం" చదువుకి అవుతున్న యీ అవినీతి వ్యవహారంలో యిరుక్కున్నందు వల్ల యీ విషయంలో విద్యామంత్రిని ఆ బాధ్యతల నుంచైనా తప్పించాలని సభ్యుల కోరారు.

ఈ విద్యామంత్రి రెండు గిరిజనపాఠశాలలకు యీ "చాపల వ్యవహారం"పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రతిపక్ష నాయకుడు శ్రీ మిశ్రా పూనించినట్టుగా తాను విద్యామంత్రిని రాజీనామా చేయమని కోరలేదు అన్నారు. కారణం కానివల్ల ఏర్పాటుచేసిన ఏ శీలక సంఘం మంత్రిపై నిష్ఠ ఆరోపణలు చేయలేదు.

అయితే యీ అవినీతి చాపల కొనుగోలు

(మిగతా 6 పేజీలలో)

ట్రివేంద్రం రబ్బరు వర్క్స్ లిమిటెడ్, ట్రివేంద్రం-7.

SISTA'S-TRW. 113. TR

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
మెస్సర్స్ మెర్కంటైల్ డిస్ట్రిబ్యూటర్లు, తెనాలి (ఎ. పి.)
బ్రాంచి : 65/49 బి. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్ : 75291

ఈ పాలసీ నీ కోసమే!



ఉదాహరణ : మీరు 25వ ఏట ఈ పాలసీ తీసుకుంటే ఆ తర్వాత 20 సంవత్సరాలకు—అంటే రిటైరు కాబోయే తరుణంలో రు. 5,000 (అదనంగా బోనస్ కూడా) మీకు సమకూరగలవు. ఇంతకే మీరు చెల్లించవలసినది నెలకు 15 రూపాయలు మాత్రమే!

అంతేకాదు, సమయానికి మీరు లేకపోవడమే సంభవిస్తే మీ మీద ఆధారపడినవారు, మీ జీవితభీమా పై ఆధారపడవచ్చు. కాగా జీవిత భీమా సమకూర్చే ఈ అవకాశాన్ని వినియోగించుకోండి.

నేడే జీవిత భీమా పథకంలో చేరండి. లేకపోతే మీ పిల్లలు, మీ పిల్లలు, మీ కోసం పోరాడవలసి వస్తుంది.

జీవిత భీమాకు ప్రత్యామ్నాయం లేదు

(REGD. TRADE MARK)

వైద్యరత్నం పి. యస్. నారియన్స్
ఆర్య వైద్య శాల
కొట్టక్కల్ (కేరళ రాష్ట్రం)
స్థాపితము : 1902
హెడ్ ఆఫీసు టెలిఫోన్స్—కొట్టక్కల్ ఎక్స్‌ఛేంజి

ఆఫీసు—మేనేజింగ్ ట్రస్టీకి		చీఫ్ ఫిజిషియన్	ఫోన్ నెం. 25
మేనేజర్‌కు ఎక్స్‌టెన్షన్‌తో	ఫోన్ నెం. 31	మేనేజింగ్ ట్రస్టీ (నివాసం)	ఫోన్ నెం. 27
వర్కింగ్ హౌర్స్	ఫోన్ నెం. 44	జనరల్ మేనేజర్ (నివాసం)	ఫోన్ నెం. 26

కొత్తగా తెరువబడిన బ్రాంచి అడ్రసు :
నెం. 1. కృష్ణమూర్తి రోడ్, నుంగంబాక్కం, మద్రాసు—34. (ఫోన్ నెం. 811275)

బ్రాంచి ఆఫీసులు :

కోజికోడ్	(ఫోన్ నెం. 2155)	తిరూరు	(ఫోన్ నెం. 31)
పాల్‌ఘాట్	(ఫోన్ నెం. 104)	నెన్మారుమెం	(ఫోన్ నెం. 3020)
పల్లా (డిపో)		పారోడ్	(ఫోన్ నెం. 172)
త్రివేంద్రం	(ఫోన్ నెం. 3924)		

మరియు 70కి పైబడిన అధికారం పొందిన ఏజెన్సీలు, సబ్ డిపోలు గలవు.

మా కొట్టక్కల్ హెడ్ ఆఫీసువుండుకు మరియు అన్ని బ్రాంచీలయందు సర్టిఫికేట్ పొందిన వైద్యులుండి సలహాలు మరియు అసలైన సామాన్యమైన ఆయుర్వేద ఔషధములు లభించును. నిష్ణాతులైనవారు కొట్టక్కల్‌నుండి మా ప్రధాన వైద్యునిచే వైద్యసలహాలు పంపబడును. మరియు మా సమాన్యమైన వ్యక్తిగత పరీక్షణలో పేటెంట్, సమర్పకపు వస్తువులు మరియు ఇంట్లో వైద్యులు చికిత్సలు.

మా యొక్క స్వర్ణోత్సవం సర్వింగ్ హోమ్స్, కొట్టక్కల్ నందు జరుపబడును.

AVS 114 : Arias

మేనేజింగ్ ట్రస్టీ.

ఎటావా వద్ద పోలీసు కాల్పులు

నలుగురి మృతి : అల్లరి మూకలు రాళ్లు విసరడంతో 100 మందికి గాయాలు

లక్నో, సెప్టెంబరు 13 :

ఎటావా వద్ద పోలీసులు నిన్న కాల్పులు జరపడంతో నలుగురు వ్యక్తులు మరణించారని నిన్న రాత్రి బ్రాడ్‌కాస్టయిన తర్వాతి ఇక్కడి వార్తలు అందాయి

50 మంది పోలీసులతో సహా వంద మందికి పైగా గాయపడ్డారని, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని కూడా తెలియ వచ్చింది.

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ అర్జున్‌సింగ్ భధ్రోరియా, శ్రీమతి సరళా భధ్రోరియా (ఇద్దరూ పార్లమెంటు సభ్యులు) లతో సహా 47 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ భధ్రోరియాకు బుల్లెట్ గాయాలు తగిలాయన్న వార్తను బిర్లా మెజిస్ట్రేటు ఖండించారు.

శ్రీ భధ్రోరియా, శ్రీమతి భధ్రోరియాలు నాయకత్వాన గల ఎస్. ఎస్. పి. కార్యకర్తల బృందం ఒకటి ఏకేవాల్‌లోని పోలీసు స్టేషన్‌ను ఘెరావ్ చేసి, పోలీసుల సిబ్బందిపై దాడి జరిపిందని మెజిస్ట్రేటు తెలిపారు.

అక్కడ పోలీసు అత్యాచారాలకు నిరసనగా ఈ ఘెరావ్ జరిగినట్టు చెప్పబడుతోంది.

పోలీస్ స్టేషన్‌పై దాడి జరిపిన వారిలో కొందరు దుండగులు మొదటగా పోలీసులపై కాల్పులు జరిపారని, అల్లరిమూకను చెదరగొట్టడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో, ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురు కాల్పులు జరిపారని జిల్లా మెజిస్ట్రేటు తెలిపారు.

గుంపు రాళ్లు విసరడం మొదలు పెట్టగానే పోలీసులు, అధికారులు గాయపడ్డారు. 12 లేదా పదిహేను మందిని అనుపత్రితో చేర్చారు. పరిస్థితి అదుపులో ఉన్నది. (యు. ఎన్. ఐ)

—:o:—

దక్షిణమండలి సమావేశం

వాయిదాకు మద్రాసు అభ్యర్థన

మద్రాసు, సెప్టెంబర్ 13—మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై హాజరు కాలేని కారణంగా 26 వ తేదీన బెంగుళూరులో జరుగవలసిన దక్షిణ మండల సమావేశం వాయిదా వేయాలని మద్రాసు కోరింది.

ఈ విషయమై కేంద్రానికి వ్రాయడం ఎరిగిందని మంత్రి శ్రీ మదియళగన్ చెప్పారు. ఇంకా ప్రత్యుత్తరం రాలేదు.

ఒకే కుటుంబంలో 9 మంది దారుణ హత్య

రాజస్థాన్ గ్రామంలో

జైపూర్, సెప్టెంబర్ 13—పిరోపా జిల్లాలోని కరౌలీ గ్రామంలో మొన్న మంగళవారంనాడు ఒక కుటుంబంలోని ఏడుగురు స్త్రీలను, అల్లుడు పిల్లలను దారుణంగా హత్యచేసినట్టు, ఇక్కడకు తెలియవచ్చింది.

భూమి విషయంలో వచ్చిన తగాదా ఈ మారుమూడి హత్యలకు కారణమని అంటున్నారు. ఈ సందర్భంలో 20 మందిని నిర్బంధించారు.

ఈ హత్యాకాండలోని రాష్ట్ర విధాన సభలో వాయిదా తీర్మానం తెచ్చారు. సభాపతి, తన తీర్పును పరి అయిన సమాచారం అందే వరకు వాయిదా వేశారు.

చెక్‌పై మాస్కో ఒప్పందం సక్రమంగా అమలు

ఢిల్లీ చర్చలలో ఫిర్యుబిన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 : చెకోస్లొవాకియా విషయంలో మాస్కోలో కుదుర్చుకున్న ఒప్పందం సక్రమంగా అమలు జరుగుతోందని సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ నికొలయ్ ఫిర్యుబిన్ నిన్నక్కడ భారత్—సోవియట్ చర్చలకు పునః ప్రారంభమైనప్పుడు భారత ప్రతినిధివర్గానికి తెలియజేశారు.

చర్చలలో పాల్గొంటున్న సోవియట్ ప్రతినిధి వర్గానికి శ్రీ ఫిర్యుబిన్ నాయకత్వం వహిస్తున్నారు.

అయిదు వార్సాదేశాలు చెకోస్లొవేకియాలో బోక్కం చేసుకోవడానికి సంబంధించి గడచిన ఐదారిని గురించి శ్రీ ఫిర్యుబిన్ వివరించారు

నిన్న అయిదు గంటల పేపు జరిగిన రెండు సమావేశాలలో ప్రస్తుత పరిస్థితిని గురించి శ్రీ ఫిర్యుబిన్ సమీక్షిస్తున్నప్పుడు చెక్ పరిణామం ప్రస్తావన వచ్చింది. మొత్తం అయిదు గంటలలోను నాలుగు గంటల పేపు అయిన ప్రసంగమే ఎరిపోయింది. చరోపా భద్రత సమస్యను గురించి, సోవియట్—అమెరికా సంబంధాల గురించి, వియత్నాం గురించి కూడా అయన మాట్లాడారు.

విదేశాంగశాఖ [illegible] సోవియట్ యూనియన్ 18 రాజ్యాలు [illegible] సోవియట్ యూనియన్ సమర్పించిన సమాధానం, గురించి కూడా ఆయన మాట్లాడారు. త్వరలో జరుగబోయే చర్చలలో భారత—చెక్ సంబంధాలు ప్రస్తావనకు వస్తాయనుకొంటున్నారు.

భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాల్ తన ప్రసంగంలో త్వరలో జరుగనున్న నిబంధ రాజ్యాల సమావేశం గురించి వివరిస్తూ నిబంధ విధానానికి భారత్ కట్టుబడిఉన్నదన్న విషయాన్ని పొక్కి చెప్పారు.

ఉభయ ప్రతినిధి వర్గాల మధ్య నేడు జరుగబోయే చర్చలలో భారత్—చెక్ సంబంధాలు ప్రస్తావనకు వస్తాయనుకొంటున్నారు.

అస్సాం గిరిజన నాయకుల సమ

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం భాద్రపద బ. పంచమి: శనివారం
ని పంచమి ప 12 49, రోహిణి: ప. 3.17
వర్జ్యం ఉ 6 18 మొదలు 8.6 వరకు.
రా 9 33 మొదలు 11.21 వరకు.
1968సం సెప్టెంబరు 15 ఆదివారం
ఆది • అష్టమి ప 3.10, మృగశిర: సా 6 9, వర్జ్యం రా. 3.25 మొదలు 5 11 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనవలునకగుదా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము.

శ్రీ కీలకనామ సం భాద్రపద బ. పంచమి:
శనివారం

చెకోస్లోవేకియా : కాంగ్రెస్ కార్యవర్గం

—o—

చెకోస్లోవేకియా ఉదంతం నేపథ్యంలో కాంగ్రెసు కార్యవర్గం ఒక లఘు ప్రదావిడ ప్రాణాయామం చేసింది. ఒకవంక ఈ వ్యవహారంలో ప్రభుత్వం అనుసరించిన పద్ధతిని అమోదించింది. మరోవంక కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ప్రకటన [illegible] చింది. లోక్‌సభలో [illegible] పై చర్చ జరిపి [illegible] చెకోస్లోవేకియాలో [illegible] చర్య పరిణతి భర్త [illegible] ద్దంగా ఉన్నదన్న [illegible] శ్రీమతి సుచేతా [illegible] ప్రసంగించారు. దాన్ని [illegible] ఓడించక ఓడించడం జరి [illegible] కాంగ్రెసు అధ్యక్షుని [illegible] చెకోస్లోవేకియాలో [illegible] గాంధి ఉన్న చర్య [illegible] గాము, "సరియైన [illegible] వ్యక్తిక్రమణం" [illegible] జరిగింది. ఈ [illegible] లేక సైఖరి [illegible] అని అంతా [illegible] ప్రయత్నించి [illegible] సమ్మవలసిం [illegible] వారు కొంత [illegible] సాధ్యమో [illegible] ఉండా లేదు.

[illegible] విధానం అంతా [illegible] యోక్క స్వప్ర [illegible] క్షుణ్ణంగా పరిశీ [illegible] మొదట రూపొందించ [illegible] అభిప్రాయం ప్రధాన [illegible] పరంగాలవలన కలుగు [illegible] అయితే ఈ విధానాన్ని [illegible] ముందు ప్రధాన [illegible] మంత్రిమండలిని సంప్ర [illegible] ఒక పదంతి ఉన్నది. [illegible] పార్లమెంటరీ [illegible] క్యాబినెట్ [illegible] ప్రభుత్వము నడుస్తూ [illegible] ప్రధానమంత్రి [illegible] ముఖ్యసమస్యపై [illegible] రూపొందించి, [illegible] పార్టీ నిత్తిన, ఆ పార్టీ [illegible] సంస్థ నెత్తిన రుద్దా [illegible] అవలసిఉంది. ఇది సరైన [illegible] ద ని ఆ అనంతరం [illegible] ప్రారంభమైన [illegible] గాక కాంగ్రెసు [illegible] చేసిఉన్న ప్రకటనను [illegible] విదితం అయింది. [illegible] ఇప్పుడు ఆ రెండు [illegible] సమన్వయించి, [illegible] లేనిది ఇంకోదానిలో [illegible] అట్లా సర్దుకుపోదా [illegible] కాంగ్రెసు కార్యవర్గము, [illegible] కాంగ్రెసు నాయకులు [illegible] భావించి ఉంటారు. [illegible] విషయంలో ప్రభుత్వం [illegible] విధానాన్ని అమోదిస్తూ [illegible] గాను అధ్యక్షుని ప్రకటనను గురించిన ప్రస్తావనను తెచ్చి దానినికూడా కార్యవర్గం ఆమోదించింది అన్న వార్త వెలయించవలసిన అవసరం లేదు. ఈ వార్త ఇట్లా వెలయింపబడిన కారణం చేత కార్యవర్గం ప్రభుత్వ విధానాన్ని లేక సైఖరిని గత్యంతరం లేక ఆమోదిస్తూ, కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటనను ఉదహరించి ప్రభుత్వాన్ని, తద్వారా ప్రధానమంత్రిని మందంగా నిరసించిందని అర్థం చేసుకోవలసిన స్థితి ఉంది.

కాంగ్రెసు కార్యవర్గం ఇట్లా ఈ వ్యవహారంలో ఒక చిన్న గారడీ పనిని చేసి దానిని దేశంముందు ప్రదర్శించినా అసలు సమస్యను గురించి దాని యోక్క వివరణామాలను గురించి ఈ కార్యవర్గం ఏమి అనుకొంటున్నదీ తెలియడం లేదు. ప్రధాన మంత్రి అయితే అమెరికా అధ్యక్షుడు రష్యా దర్యాను ఖండించలేదు; బ్రిటిష్ ప్రధాని రష్యా దర్యాను ఖండించలేదు; అని వాదించేస్తున్నారు కాని ఈ రష్యా జరిపిన ఈ దర్యాయోక్క వివరణామాలను గురించి వారు చెబుతున్న మాటలను ఉదహరించలేకపోయారు. ఇటీవల ప్రతికావిలేఖర్ల గోష్ఠిలో ఈ చర్య మూలంగా ప్రత్యక్ష యుద్ధ లక్షణాలు ప్రకోపం అవుతున్నాయని ప్రధానమంత్రి చెప్పిన్న మాట నిజమైనా అది చాలా మెత్తని మాట ఇప్పుడు ఒక చిన్న దేశంపై ఒక పెద్ద దేశం చేయిచేసుకొంది. అందుకు కారణం ఏమయినా కావచ్చు. కానిఇట్లా స్వైరంగా ఒక అగ్రరాజ్యం ఒక చిన్న దేశంమీద చేయిచేసుకోవచ్చునా అన్న ప్రశ్నకు ఎవ్వరూ సమాధానాన్ని ఆలోచిస్తున్న బాడ కనిపించదు. ఇప్పుడు ఇటువంటి చర్యను మరి ఏ మూడి కు రడా ప్రపంచంలో చిన్న రాజ్యాల భవిష్యత్తుకు సంబంధించింది. ఆ భవిష్యత్తును గురించి కాంగ్రెసుపార్టీ కాని, భారతప్రభుత్వం గాని నిర్మాణాత్మకంగా చేసిన చేస్తున్న ఆలోచన ఏమిటి? దేశం ఇటువంటి ఆలోచనను కాంగ్రెసునుంచి వాంఛించడం సహజం అందువల్లనే ఈ వ్యవహారంలో కాంగ్రెసు పట్టిన మూగనోమును దేశం సూర్పించలేకపోతున్నది.

ప్రధాన మంత్రి వర్గం పునర్నిర్మాణ సమస్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 — పార్లమెంటు సభ్యురాలు మహారాణి గాయత్రీదేవి తల్లి (కూచ్ బిహార్ మహారాణి) మొన్న సాయంత్రం యిచ్చట మరణించారు. ఆవిడ వయస్సు 76 సంవత్సరాలు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన స్థితి అందుకు కారణాలు: ఒక పరిశీలన

జాతీయాభివృద్ధి మండలి తాలూకు ముఖ్యమంత్రుల సంఘం న్యూఢిల్లీలో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు డా॥ డి ఆర్. గాడ్గిల్ అధ్యక్షతను సమావేశమై చర్చలు జరుపుతోంది ఈ సమావేశంలో ప్రాంతీయ అసమానతల తొలగింపునకుగాను రాష్ట్రాలకు కేంద్ర సహాయం ఎట్లా వుండాలనే విషయమై కొన్ని సూత్రాలను ఖరారు చేయడం జరుగుతుంది.

ఈ సందర్భంలో గత మూడు ప్రణాళికల కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయం రాష్ట్రంయొక్క వెనుకబడిన తనానికి గల కారణాలు ఇద్దుట వివరింపబడుతున్నాయి.

1961 జనాభా లెక్కలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ జనాభా 360 లక్షలు. రాష్ట్రం యొక్క వైశాల్యం 106,000 చదరపు మైళ్ళు. దేశంలోని యితర అన్ని రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ వైశాల్యంలో అయిదవ స్థానాన్ని, జనసాంద్రత రీత్యా నాలుగవ స్థానాన్ని ఆక్రమిస్తోంది.

దేశంలోని మొత్తం జనాభాలో 8 శాతం ఆంధ్రప్రదేశ్‌లో వున్నారు. దేశ వైశాల్యంలో 9 శాతం ఆంధ్ర భూభాగంగా వున్నది.

ఉత్తరాన శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుండి దక్షిణాన నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేటవరకు 600 మైళ్ళ పొడవు గల సుదీర్ఘమైన కోస్తా ప్రాంతం వున్నది. మేజరు రేవు పట్టణాలు విశాఖపట్టణం, మచిలీపట్టణం, కాకినాడ లేవులు మచిలీపట్టణం, కాకినాడ లతో సహా రాష్ట్రంలో మొత్తం 7 రేవులు వున్నాయి.

900 మైళ్ళ పొడవుగల గోదావరినది, ప్రాణహిత, మంజీరా, శబరి, పెన్‌గంగ వంటి దాని ఉపనదులు, 800 మైళ్ల పొడవుగల కృష్ణానది, తుంగభద్ర, భీమా, మూసీవంటి 19 ఉపనదులు— ఇవి ఆంధ్ర దేశాభివృద్ధికి అనేక సాధనాలుగా వున్నాయి. ఈ నదుల చలువవలనే ఆంధ్రప్రదేశ్‌కు 'అన్నపూర్ణ' అన్న బిరుదు రావడానికి కారణమైన కృష్ణా, గోదావరి డెల్టాలు, పైరు పచ్చనతో విలసిల్లుతున్నాయి.

పై రెండు పెద్ద నదులుగాక ఉత్తరాంధ్రలో నాగావళి, వంశధార నదులు, దక్షిణాంధ్రలో పెన్నానది వంటి మధ్యరకపు నదులు వున్నాయి.

అభివృద్ధి గలిగిన రాష్ట్రం కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలుగా పరిగణించబడటం, యీ ప్రాంతాల స్వరూప, స్వభావాలు తెలుగు జాతికి కరతలామలకమే.

వ్యవసాయం, నీటి పారుదల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కున్న స్థానం గర్వకారణం. అట్లాగే సహజ సంపదలు— ఖనిజాలు, లోహాలు— అటవీ సంపద, లాంటివి రాష్ట్రానికి పుష్కలంగా వున్నాయి.

"అంగట్లో అన్నీ వున్నాయి. అల్లుని నోట్లో శని వున్నట్లు, ఇన్ని సంపదలు, ఏకారణం వున్నా ఆంధ్రప్రదేశ్ యీ నాటికీ వెనుకబడిన స్థితిలోనే వున్నది. ఇందుకు కారణం ఏమిటి? స్వయంపరిపాలనా? లేక కేంద్రం యొక్క సవతి తల్లి ప్రేమ, నిర్లక్ష్య వైఖరియా? అంటే నిస్సందేహంగా రెండవ కారణమేనని చెప్పవచ్చు.

రాష్ట్రంలో అభివృద్ధిస్థాయి

గతమూడు ప్రణాళికల ప్రగతి గమనిస్తే రాష్ట్ర ఆదాయం 54 శాతం పెరిగింది. 1960—61 ధరల ప్రతిపదికపై యీ ఆదాయం రు. 799 కోట్లు నుండి రు. 1273 కోట్లకు పెరిగింది. తలసరి ఆదాయం రు. 256 నుండి రు. 321 కి పెరిగింది. అంటే 25 శాతం పెరిగిందన్న మాట. అయితే యిదేకాలంలో జాతీయాదాయం 74 శాతం పెరిగింది. దేశం మొత్తంగా సగటు తలసరి ఆదాయం రు. 275 నుండి రు 351 కి పెరిగింది. ఈ పరిస్థితి దేనిని సూచిస్తోంది? ఆంధ్రప్రదేశ్‌కు, అఖిల భారతానికి తలసరి ఆదాయం విషయంలో గల తేడా మూడు ప్రణాళికల అమలు అనంతరం, అగ్రకపోగా, పెరిగిందనేది యీ అంకెలవల్ల స్పష్టం అవుతోంది. 1950—51 లో యీ తేడా రు. 19 వుంటే, మూడవ ప్రణాళికాంతానికి యిది రు. 30 వరకు పుంటున్నది.

ఇతర రాష్ట్రాలు చాలావాటికంటే ఆంధ్రప్రదేశ్‌లో సగటు తలసరి వ్యయం తక్కువగా వున్నది.

1964 లెక్కల ప్రకారం ఆంధ్రలో ఫ్యాక్టరీలలో నమోదయిన కార్మికుల సంఖ్య 2.58 లక్షలు మాత్రమేనని కేంద్ర లేబర్ బ్యూరో నివేదిక వెల్లడిస్తోంది. అంటే భారతదేశం మొత్తంతో పోలిస్తే యీ సంఖ్య 5.6 శాతంగా మాత్రమే వున్నది.

అదే సంవత్సరంలో ఉత్పత్తుల వలన ఆంధ్రలో తలసరి విలువకు రు. 11.61 లు చేర్చబడితే, మహారాష్ట్రలో రు 89.84, పశ్చిమ బెంగాల్‌లో రు 88.52 లు, గుజరాత్‌లో రు 53.29 లు, మద్రాసులో రు 36.07 లు, అఖిల భారతంగా రు. 31.76 లు చేర్చబడినట్లు అధికార గణాంక వివరాలు వెల్లడిస్తున్నాయి.

1964—65 లో పారిశ్రామికీకరణంలో (గనులు, ఫ్యాక్టరీలు, తదితర చిన్నసంస్థలు) రాష్ట్ర ఆదాయంలో 6.9 శాతం వాటాను మాత్రం యివ్వడం జరిగింది. అఖిలభారతంగా యీ రంగపు వాటా 18 శాతంగా వుంది. పారిశ్రామికరంగంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన పరిస్థితి మరీ కొట్టవచ్చినట్టు కనబడుతుంది. దేశం యొక్క మొత్తం పారిశ్రామికాదాయంలో ఆంధ్రప్రదేశ్ వాటా 2.9 శాతం! 1965—66 లో రాష్ట్రంలో జాయింట్ స్టాక్ కంపెనీల రాలూరు చెల్లించబడిన వాటా ధనం రు. 48.44 కోట్లు కాగా, దేశం మొత్తంగా యిది రు.2576.3 కోట్లుగా వున్నది. అంటే కనీసం 2 శాతం కూడా లేదన్న మాట!

విద్యుచ్ఛక్తి వినియోగంలో కూడా రాష్ట్రం బాగా వెనుకబడి వున్నది. 1964—65 రెండవ ప్రణాళికా కాలంలో ఆంధ్రలో విద్యుచ్ఛక్తి తలసరి వినియోగం 28 కిలోవాట్‌లు వుంది. అయితే యీ వినియోగం రాష్ట్రమంతటా సమానంగా లేదు. కోస్తాలో 53, రాయలసీమలో 38 గా వుంది. అఖిలభారతంగా విద్యుచ్ఛక్తి తలసరి వినియోగం అదేసంవత్సరంలో 59 కిలోవాట్లు. ఇక పారిశ్రామికంగా విద్యుచ్ఛక్తి వినియోగం పరిస్థితి విషయంలో ఆంధ్రదుస్థితి మరీ హీనంగా వున్నది.

రోడ్డుమైళ్ల లేక, అసువులలో పడకల సంఖ్య విషయంలోకూడా దక్షిణాదిలోని యితర రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ తీసికట్టుగా వున్నది.

వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో రాష్ట్రానికున్న స్థానం గర్వించతగింది అయినా, తంపరిగా ఎకరా దిగుబడికి సంబంధించి మాత్రం ఆంధ్రదేశం 8వ స్థానానికి దిగజారింది. ఇందుకు ప్రధాన కారణం ఆంధ్రలో అధిక భాగం పంటలు వ్యాపారేతరాలు కావడం.

అభివృద్ధిస్థాయిలోఆంధ్రప్రదేశ్ చాలావెనుకబడివున్నా, ప్రణాళిక అమలు నిమిత్తం ఆర్థిక వనరులసమీకరణలో మాత్రం రాష్ట్రంయొక్క కృషిఎంతో ప్రోత్సాహకరంగా వుంది. తలసరి సమ్మ ఆదాయం 1964—65లో దేశం మొత్తంమీద రు 21.4లు వుంటే, ఆంధ్రప్రదేశ్‌లోయిది రు 22.4వున్నది.భూమిశిస్తు వలన- ఆదాయం (తలసరి) విషయంలో దేశం అంతటిలోను ఆంధ్రప్రదేశ్‌లోనేవెచ్చు.

మోటారు వాహనాలపై పన్ను కూడా రాష్ట్రంలో యితర రాష్ట్రాలకంటే హెచ్చు. అయితే యీ పన్నునుంచి వచ్చే ఆదాయంతక్కువగా వుండడానికి కారణం రాష్ట్రంలో రిజిస్టరయిన మోటారు వాహనాల సంఖ్య యితర రాష్ట్రాలలో పోలిస్తే తక్కువగా వుండడమే.

మూడవ ప్రణాళికా కాలంలో మొత్తం వనరుల సమీకరణలో దేశంలో ఆరవ స్థానాన్ని, అదనపు నిధులకు సంబంధించినంతవరకు ఐదవ స్థానాన్ని మన రాష్ట్రం ఆక్రమిస్తోంది. అయితే తలసరి ఆదాయం దృష్ట్యా చూస్తే రాష్ట్రం 8వ స్థానాన్ని మాత్రమే ఆక్రమించి వున్నది.

పై అంకెలు, వివరాలు, క్షుణ్ణంగా పరిశీలిస్తే మూడు ప్రణాళికలు అమలు జరిగినా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన పరిస్థితిలో, దేశంలోని యితర రాష్ట్రాలతో పోలిస్తే, చెప్పుకోతగిన మార్పులేదనే స్పష్టం. ఇందుకు కారణం కృషి లోపంకాదు.

రాష్ట్రంలో చాలా విశాలమైన భాగాలు తరచుగా చాలా వెనుకబడిన స్థితిలో వుండడం, దుర్భిక్ష ప్రాంతాలుగా వుండడం, మూడు ప్రణాళికలలోకూడా వ్యవసాయానికి, దీర్ఘకాలం అనంతరం గాని ఫలితాలు యివ్వలేని ఇరిగేషన్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం యిస్తూ వుండడం, పబ్లిక్, ప్రైవేట్ రంగాలలో తగిన పెట్టుబడులు లేకపోవడం—ఇవి యీ పరిస్థితికి ముఖ్య కారణాలని చెప్పవచ్చు.

బొగ్గు మొదలయిన ఖనిజ సంపద అంధ్ర రాష్ట్రానికి అపారంగా వున్నా, కేంద్రరంగంలో రాష్ట్రానికి తగినంత పెట్టుబడి లభించనేలేదు.

రెండవ ప్రణాళికాకాలంలో దేశంలోమొత్తం రు 871 కోట్లు కేంద్ర రంగపు పరిశ్రమలలోపెట్టుబడిపెట్టితే,ఆంధ్రప్రదేశ్‌లో యీ పెట్టుబడి రు 6.3 కోట్లు మాత్రమే. అది కూడా విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్ యార్డ్‌కోసం పెట్టిన పెట్టుబడే.

జనాభా ప్రాతిపదికపై అయితే ఆంధ్రప్రదేశ్‌లో రెండవ ప్రణాళికా కాలంలో కేంద్ర రంగపు పరిశ్రమలలో పెట్టుబడి కేవలం యీ రు 6.3కోట్లుగాక, రు 71.4 కోట్లు వుండవలసింది.

మూడవ ప్రణాళికాకాలంలో దేశంమొత్తం మీద కేంద్ర రంగం పరిశ్రమలపై పెట్టుబడి రు 1564 కోట్లు వుంటే, ఆంధ్రప్రదేశ్‌లో యిది రు 76.5 కోట్లువుంది. ఈ పెట్టుబడి ప్రధానంగా సింథటిక్ డ్రగ్స్, హెవీ ఎలక్ట్రికల్స్‌స్టాంట్స్‌పైనా, ప్రాగటూల్స్, హిందూస్థాన్ షిప్ యార్డ్‌ల విస్తరణ, సింగరేణికాలరీస్ విస్తరణ, హెచ్. ఎం. టి. లకు మాత్రం పరిమితమై వున్నది. జనాభా ప్రాతిపదిక ననుసరిస్తే యీ పెట్టుబడి రు 128.2 కోట్లు వుండవలసింది.

ఇక ప్రైవేట్ రంగం పరిశ్రమల పెట్టుబడిచూస్తే రెండవప్రణాళికాకాలంలో రు 25 కోట్లు, మూడవ ప్రణాళికలో రు 55 [illegible] ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుడం జరిగింది. [illegible] ప్రాతిపదికపై యిదివరకూగా రెండవ, [illegible] ప్రణాళికలలో రు 31.3 కోట్లు, రు 1[illegible] కోట్లు వుండవలసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగవ ప్రణాళికా పెట్టుబడి రు 522 కోట్లుగా నిర్ణయించి[illegible] అనే విషయం [illegible] సహాయం అధికం చేయడం, రాష్ట్రంలో కేంద్ర రంగం పరిశ్రమలపై ఎక్కువ పెట్టుబడి పెట్టడం ఒక్కటే ఏకైక మార్గం.

ఇప్పుడు చేయదగు పరి వంగడాలు

వ్యవసాయ శాఖ డైరెక్టరు ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13: ప్రస్తుతం చేయదగు వివిధరకాల పంటలను సూచిస్తూ వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ టి. వి. రెడ్డి ఒక ప్రకటన జారీచేశారు.

"రాష్ట్రంలో ఆగస్టు మాసంలో చాలా లోజులపాటు ఎండలు కాసిన అనంతరం సెప్టెంబరు మొదటివారంలో విస్తృతంగా వానలు పడ్డాయి. పరిపంటకు కావలసినంత నీరు చెరువులలోనూ, బావులలోనూ లభించని ప్రాంతాలలో కొద్దిపాటి నీటిపారుదల సదుపాయాలు సరిపోయే జొన్న, రాగి, మొక్కజొన్న వేయడం మంచిది. అయితే తగినంత నీరు లభించి,భూసార పరిస్థితులుగాని, స్థానిక పరిస్థితులుగాని పరిపంటకు మాత్రమే అనుకూలంగా ఉన్నచోట్ల ఈ దిగువరకాల పరి పండించవచ్చు" అని ఆయన తెలియజేశారు.

(1) శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు : ఐ. ఆర్.8 అక్టోబరునెల మధ్యవరకు నాట్లు వేయవచ్చు.

(2) గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలు ఎన్. టి. యు.15, ఐ. ఆర్.8 అక్టోబరునెల మధ్యవరకు నాట్లు వేయవచ్చు. ఈ రకాల పరిపంగడాలకు సస్యరక్షణ చర్యలు అవసరం.

(3) నెల్లూరుజిల్లాలోనూ, చిత్తూరు, కడపజిల్లాలలో ఉష్ణోదకృతగల ప్రాంతాలలోనూ : బి.పి.పి.6 గాని, ఐ. ఆర్.8గాని అక్టోబరునెలమధ్యవరకు నాట్లువేయవచ్చు.

(4) తెలంగాణా ప్రాంతం : హెచ్.ఆర్.19, హెచ్. ఆర్.67 నవంబరువరకు నాట్లు వేయవచ్చు. ఈ పంగడాలను దగ్గరదగ్గరగా నాటడం మంచిది.

రైతులకు అవసరమైన ప్రమాణాలలో విత్తనాలు లభించజేయడానికి వ్యవసాయశాఖ చర్యలు చేసింది. వారు తమకు దగ్గరలో వున్న జిల్లా వ్యవసాయశాఖాధికారిని సంప్రదింపవచ్చు. లేదా హైదరాబాదులోని వ్యవసాయశాఖ డైరెక్టరుకు వ్రాయవచ్చు.

చింది. ఇందులో ఎక్కువ భాగం లుదివర కే అమలులో వున్న [illegible] నీటి పారుదల, విద్యుచ్ఛక్తి [illegible] యోగించనవలసి రావడం వలన, [illegible] పెట్టుబడి అంటూ అట్టే [illegible] వాని నిష్పలుల [illegible] వడు [illegible] వారణాలవలన రాష్ట్రం వెనుక [illegible] అనే విషయం మండే బయట [illegible] అంటే, రాష్ట్ర ప్రణాళికకు కేంద్ర ఆర్థిక సహాయం అధికం చేయడం, రాష్ట్రంలో కేంద్ర రంగం పరిశ్రమలపై ఎక్కువ పెట్టుబడి పెట్టడం ఒక్కటే ఏకైక మార్గం.

పట్టిక I

ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రణాళికలలో సమన్వయస్థిత పరిశ్రమలలోను, ఖనిజ పరిశ్రమలలోను ఆంధ్రప్రదేశ్‌లో, దేశంలో పెట్టుబడి వివరాలు.

ప్రణాళిక	ఆంధ్రప్రదేశ్				అఖిల భారతం			
	రాష్ట్ర రంగం	కేంద్ర రంగం	ప్రైవేట్ రంగం	మొత్తం	రాష్ట్ర రంగం	కేంద్ర రంగం	ప్రైవేట్ రంగం	మొత్తం
	(కోట్ల రూ. లలో)				(కోట్ల రూ. లలో.)			
ప్రథమ ప్రణాళిక	0.9	2.8	21	24.7	9	46	233	288
రెండవ ప్రణాళిక	1.5	6.3	25	32.8	29	871	675	1575
మూడవ ప్రణాళిక (అంచనా)	6.7	76.5	55	138.2	* 1520	1050	2570	

* రాష్ట్రరంగం పెట్టుబడి కూడా యిందులో కలిసివున్నది.

పట్టిక II

ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రణాళికలలో అన్ని రకాల అభివృద్ధి పద్దులక్రింద ఆంధ్రప్రదేశ్‌లోను, అఖిల భారతంలోను పెట్టుబడి వివరాలు.

ప్రణాళిక	ఆంధ్రప్రదేశ్				అఖిల భారతం			
	రాష్ట్ర రంగం	కేంద్ర రంగం	మొత్తం పబ్లిక్ రంగం పెట్టుబడి	ప్రైవేట్ రంగం పెట్టుబడి	పబ్లిక్ ప్రైవేట్ రంగాలు కలిపి మొత్తం	పబ్లిక్ రంగం	ప్రైవేట్ రంగం	పబ్లిక్ ప్రైవేట్ రంగాల మొత్తం
	(కోట్ల రూపాయలలో)				(కోట్ల రూపాయలలో)			
ప్రథమ ప్రణాళిక	75	31	107	76	183	1560	1800	3360
ద్వితీయ ప్రణాళిక	146	85	231	132	363	3650	3100	6750
తృతీయ (ప్రణాళిక అంచనా)	293	210	503	166	669	6300	4100	10400

దినఫలం

నూతన వ్యవహారాలకు సెప్టెంబరు 14 శనివారం—మధ్యాహ్నం గం 12 49 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు నక్షత్రం మంచిది. 15 ఆదివారం—తిథి మంచిదికాదు సాయంత్రం గం 6—9 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు

ప్రయాణాలకు సెప్టెంబరు14 శనివారం—మధ్యాహ్నం గం 12 49 వరకు తిథి మంచిది తరువాత మంచిదికాదు సాయంత్రం గం3 17 వరకు నక్షత్రం సామాన్యం (క్షీణచంద్రయోగం మంచిది.) తరువాత మంచిది (వజ్రయోగం మంచిదికాదు.) 15 ఆదివారం—తిథి మంచిది కాదు. సాయంత్రం గం 6—9 వరకు నక్షత్రం మంచిది. (సామ్యయోగం మంచిది) తరువాత మంచిదికాదు (ధ్వాంక్ష యోగం మంచిది కాదు.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును, గమనించవలెను.)

జన్మదినఫలం: సెప్టెంబరు 14—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూ పెరుగుతాయి భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి సంవత్సరం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం వుంది ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది విలాస యాత్రలు చేస్తారు విద్యార్థులు శ్రమ మీద శ్రద్ధతప్పుతారు కావచ్చును

14-9-1968 శనివారం

శక సం. 1890 భాద్రపద మాసం 28

మేషం

భాగస్వాములతోకలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటే బాగా ఉంటుంది

వృషభం

వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది, ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగాఉంటాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు ఆరోగ్యం బాగా ఉంటుంది రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది సామరస్యంతో కూడినవ్యవహారాల్లో జోక్యంచేసుకోవడంతగదు. దైవకార్యాలు నెరవేరతాయి పునర్వసూనక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం

కర్కాటకం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు యీ దినంపూర్తి చేయడం మంచిది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి ఆశ్లేషనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలు జరుపగలరు సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి మఘానక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటే బాగుంటుంది.

కన్య

వ్యాపారంలో అనుకూలవార్తలను వింటారు. సమయానికి యేదోఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు ఆరోగ్యం బాగాఉంటుంది హస్తానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు

తుల

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ పడినా ప్రయోజనం ఉండదు ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. కుటుంబ వ్యవహారాలో చికాకులు యేర్పడతాయి విశాఖానక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

ఫలితంమాట యెలాగ ఉన్నా ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది బంధుమిత్రులను కల్పుకోంటారు అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగాఉంటుంది

ధనుస్సు

మీకు యిష్టం లేక పోయినా యితరుల వ్యవహారాల్లో జోక్యంచేసుకోవలసి వస్తుంది అధిక వ్యయం జరుగుతుంది ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి పూర్వాషాఢా నక్షత్ర జాతకులు జాగ్రత్తగావ్యవహరించడం అవసరం

మకరం

వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు. శ్రవణ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు

కుంభం

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది బంధువులకు సహాయం చేస్తారు వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత అభిస్తుంది పూర్వాభాద్రానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. [illegible] ఉత్తరా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా వుంటుంది

తూకాక ఫిల్మ్ 7

ఎడ్ కార్వార్

★

శ్రీ హరి విజయ్

డాడ్జి పట్టణంలో వెబ్బర్ దుకాణం.
ఒకాయన— ఏమోయ్— సైలాస్ వెబ్బర్! బజారుకు బయలుదేరాను.
వెబ్బర్— ఏమి అడమనిషయ్యా? నిలువు నిలువూ ఆడమనిసే! మన దుకాణంలో సరుకులన్నీ వుంటే, ఇంకో చోటికి వెళ్లుతోంది.
కుర్రవాడు— తాతయ్యా తాతయ్యా, ఆ కార్వెర్‌లు వచ్చి ఎదురుతున్నాయి. ఇట్లా రా, ఇట్లా రా.
'వెబ్బర్:— ఇదేదో విచిత్రంగా వుందే. పట్టణానికిపట్టణం ఒక్కసారిగా సద్దు మణిగిపోయింది.

విశాఖపట్నం జిల్లాలో 9 లక్షల ఎకరాల్లో పైరుసస్యం

ఎనిమిది లక్షల మందికి ఉపాధి సమస్య : 4 కోట్ల వ్యయంతో పథకాలు రూపొందింపు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, సెప్టెంబరు 13:జిల్లాలోనానాటికిత్రమవుతున్నదుర్భిక్షపరిస్థితులనూ నాటిని ఎదుర్కొనేందుకు జిల్లా సాయిలో జిల్లా అధికారులు తయారు చేసిన పథకమునూ, తిండి గింజల సరఫరాల వివరాలు 9వ తేగీ ఉదయం జిల్లా కలెక్టరు శ్రీ పి. యల్. శివరాం, జాయింటు కలెక్టరు శ్రీయుత బి. యస్. యుగంధర్, పార్లమెంటు సభ్యులకూ — జిల్లాలోని శాసన సభ్యులకు, సమితి అధ్యక్షులకు వివరించారు శ్రీయుతులు యం. వి. భ్రదం, ఎం పి , నిమ్మల సూర్యనారాయణ ఎం. పి., పి. వి. జి. రాజు ఎం. ఎల్. ఎ, రాజాసాగి సీతారామరాజు; జిల్లా పరిషత్తు అధ్యక్షులు జిల్లా కలెక్టరు స్థాయిలో చేయదలచుకున్న కార్యక్రమములకు కొన్ని సలహాలిచ్చారు.

దుర్భిక్షం — ఆహార ధాన్యాల సరఫరా - రండిటికీ అనిగా భావ సంబంధమున్నదనీ, జిల్లాకు శ్రీ ఎ. జె. నాయుడు సివిల్ సప్లయిస్ అధికారులు — ప్రతినెలా ఎక్కువ అక్కుళ్ళు సరఫరా చేస్తున్న వాగ్దానం ఆచరణలో ఏమాత్రం ఉపయుక్తంగా లేదన్నారు. ఒక నెలలో 4000 టన్నులూ, మరొక నెలలో3000 టన్నులూ రావటం— ఒక నెలలో జిల్లాకు రావలసిన కొరత బియ్యం మళ్లీ నెలలో ఇయ్యక పోవటం — మాటికి నెలకి పదివేల టన్నుల బియ్యం కాని, అవులు స్థిమాత్రమూ జరగడం లేదన్నారు.

ఈ సమయంలో ప్రజలకు బియ్యం సరఫరా చేయటమే తప్ప — కావలసిన రకముల బియ్యాన్ని ప్రత్యేకంగా విశాఖ జిల్లాకు ఇవ్వటం అరగదనీ, దానికి పట్టుపట్టటంవల్ల లాభం లేదన్ శ్రీ శివరాం అన్నారు. ఇది కాక నెలలో 2000 టన్నులూ,జొన్నలూకూడా ప్రభుత్వం పంపుతుంటుంది. ఈ మధ్య దుర్భిక్ష ప్రాంతములలో పర్యటించినప్పుడు ప్రజలు మైలో తినుకోవటమునకు ఇష్టపడ్డారనీ అన్నారు. బియ్యంకంటే మైలో ప్రజలకు ఇవ్వవలసి వుంటుంది. ప్రస్తుతం విజయనగరంలోనూ, విశాఖపట్టణంలో 7000 టన్నుల బియ్యం ఎక్కువగా బంగారు తీగెలున్నాయనీ అన్నారు. విశాఖపట్టణము రేషనింగులో 3000 టన్నులు కావాలి. నెలకి మొత్తం 12000, 125000 టన్నులు బియ్యం జిల్లాకి కావలసి వుంటూయి గత వారంలో చెదురు చెదురుగా వానలు పడటంవల్లను ఇప్పుడు మళ్లీ ఎ.ఆర్. 8 సరివంగడములు, జొన్న విత్తనములూ 2వ్వర లక్షలు పెట్టి కొంటే, రైతులు తిరుగుబాటు చేసే ప్రమాదం ఆలోచించాలన్నారు

నేషనల్ సీడ్ కార్పొరేషన్ వారి దగ్గర అన్ని పరీక్షలూ చేసిన విత్తనాలున్నాయనీ, ఆ విత్తనములు కొనే అభిప్రాయంలో రాము ఉన్నామనీ శ్రీ శివరాం అన్నారు. నీటి సరఫరా విషయం చెబుతూ — భూగర్భ జలాలను సక్రమంగా వినియోగపరిచేందుకు రాష్ట్రస్థాయిలో ట్యూబు వేల్ ఆర్గనైజేషను సంస్థ ఒకటి ఏర్పాటు అవుతోందని కలెక్టరు చెప్పారు ఈ సంస్థవలన భూగర్భ జలాలు జిల్లాలో వినియోగపడే పథకాల అన్వేషణ జరుగుతుందన్నారు.

శ్రీ మిన్నల సూర్యనారాయణ, తిండి గింజల పంపిణీ జిల్లాలో సరిగ్గా లేకపోతే శాంతిభద్రతల పరిస్థితి క్లిష్ట రూపం దాలుస్తుందని ప్రభుత్వమునకు సత్వ చెప్పమనీ కలెక్టరుగారిని కోరారు.

ఒక సూచనకు సమాధానమిస్తూ — బియ్యం సరఫరా విషయంలో తూర్పు గోదావరిజిల్లా, విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లాలు ఒక మండలంగా చేస్తే ప్రభుత్వం తిండి గింజలు జిల్లాకు సరఫరా చేసే బాధ్యత—ప్రభుత్వమునకు పోతుంది. ధరలు అధిగమించిపోతాయి. అందువల్లను మండలము విషయము మనం పట్టుపట్టకూడదన్నారు.

శ్రీ బి.ఎన్. యుగంధర్ గత 50 సంవత్సరములలో ఈ జిల్లాలో ఇటువంటి దుర్భిక్ష స్థితి ఏర్పడలేదనీ రెండ్వరలక్షల ఎకరములు పెట్టి పంటలూ, 3వ్వర లక్షల ఎకరముల వరిపంట సంపూర్తిగా మాడిపోయిందన్నారు. ఈ దృష్ట్యా జిల్లా 22 లక్షల జనాభాలో 8 లక్షల మందికి వృత్తి పోయిందనీ, అందువల్ల కొనుగోలు శక్తి పోయిందనీ, వారు చేయదలచుకొన్న కార్యక్రమములన్నీ వీరికి జీవనోపాధి కలిగించేవిగా వుండాలనీ అన్నారు.

అన్ని రంగములలోను ఇదివరలో తయారు చేసిన పథకములు పూర్తి వివరములు కలవాటిని అప్పటికి చేపట్టేందుకు సిద్ధముగా ఉన్నామన్నారు.

ఈ కార్యక్రమములు కొనసాగించడానికి రూ. 4 కోట్లు వ్యయం అయ్యే అంచనాతో జిల్లా స్థాయిలో తయారు చేశామన్నారు.

శ్రీ వి. సాంబశివరాజు, ఎం.యల్.ఎ. తమ నియోజకవర్గంలో పని వంగడములు రైతులు కావాలనటము లేదు అనీ, మెట్ట పంటల విత్తనములైతే అడుగుతున్నారనీ అన్నారు. విత్తనాల సరఫరాలో జాప్యం జరిగితే లాభం లేదన్నారు. 10, 15 రోజులలో విత్తనాల సరఫరా జరగాలన్నారు.

దుర్భిక్షాన్ని ఎదుర్కొనేందుకు రూ. 4 కోట్లు అయ్యేటైతే ఒకేసారి పథకములను అమలు చేసుకోవచ్చు. లేదా రెండు దశలుగా అమలుజరుపుకోవచ్చునని శ్రీ శివరాం అన్నారు.

— — —:o: — — —

వరంగల్‌లో కొత్తకళాశాల

వరంగల్, సెప్టెంబర్ 13: వరంగల్‌లో డిగ్రీ స్థాయిలో రెండవ కళాశాలను ప్రారంభించడానికి వర్తమాన సంవత్సరంనుంచి ముఖ్యమంత్రి అనుమతించారని ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రసంగిస్తూ శాసన సభ్యుడు డాక్టర్ టి. ఎస్. మూర్తి పేర్కొన్నారు.

బాల్‌బాడ్‌మింటన్ క్రీడాకారుడు శ్రీ జి. పిచ్చయ్య సభకు అధ్యక్షత వహించారు.

బిసుకొండ సమితిలో లిఫ్ట్ ఇరిగేషన్

సహకార సంఘాల ప్రత్యేక రిజిస్ట్రార్ విజ్ఞప్తి

బిసుకొండ, సెప్టెంబరు 13: లిఫ్ట్ ఇరిగేషన్ సహకార సంఘాలకు చెల్లించవలసిన సేరు ధనము వెంటనే చెల్లించి అవి పని ప్రారంభించునట్లు చేయుటకు సహకరించవలసినదిగా తెల్లదాదు, ముంకలూరు గ్రామ రైతులకు గుంటూరు జిల్లా సహకార సంఘముల స్పెషల్ రిజిస్ట్రారు శ్రీ పి. నారాయణ స్వామి విజ్ఞప్తి చేశారు.

సహకార భూమితనఖా బ్యాంకు యిచ్చు అప్పులను వినియోగించుకోవలసిందిగా శ్రీ నారాయణస్వామి సలహా యిచ్చారు.

బిసుకొండ పంచాయితి సమితియందలి తెల్లబాడు, ముంకలూరు, పువ్వాడ లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీలను శ్రీ నారాయణస్వామి సందర్శించారు. బిసుకొండ పంచాయితీసమితి అధ్యక్షులు శ్రీ కంచెర్ల ఆదిశేషయ్య వెంట ఉన్నారు.

9 లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేయబడు ఈ మూడు పథకములవలన 2400 ఎకరములు సాగులోనికి వస్తుంది.

రోడ్డు పనులకు నిధులు

బిసుకొండ పంచాయితీసమితి 6వ స్థాయీ సంఘమునారు వీకటిగలపాలెం— తిమ్మాయిపాలెం రోడ్డు, పెదకంచెర్ల — బిసుకొండ రోడ్డులపై చేపట్టబడిన పనులకు నిధులను మంజూరు చేశారు.

బిసుకొండ పంచాయితి సమితి 1 నుండి 6 స్థాయీ సంఘముల సమావేశాలు ఈ నెల 4 వ తేదీ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ కంచర్ల ఆదిశేషయ్య అధ్యక్షతన జరిగాయి.

బిసుకొండ పంచాయితి సమితిలో నిర్వహించబడుతున్న వివిధ కార్యక్రమముల ప్రగతి సమీక్షించారు.

పథకాలకు సంబంధించిన ప్రగతిని చూపు పటములకు డబ్బు మంజూరు చేశారు.

కొత్తరకం జొన్న

ఎల్లో ఎండోస్పెర్మ్ అనబడు కొత్త రకపు జొన్న విత్తనములను బిసుకొండ పంచాయితి సమితిలో ప్రత్యేకముగా ఒక ప్రదర్శనా క్షేత్రంలో వేశారు.

బిసుకొండ పంచాయితి సమితిలో ఖరీఫ్ పథకం అత్యంత శ్రద్ధతో నిర్వహిస్తున్నారు.

15 ఎకరములలో విత్తనముల క్షేత్రములు ఏర్పాటు చేశారు. 15 మెట్రిక్ టన్నుల మేలురకపు విత్తనములు పంపిణీ జరిగింది 11 వేల ఎకరములలో రసాయనిక ఎరువులు, 21 వేల ఎకరములలో స్థానికముగా దొరుకు ఎరువులు ఉపయోగించారు.

సహకార రంగంలో 25 వేల రూపాయల బకాయిలు వసూలు చేశారు. 275 మంది క్రొత్త సభ్యులను చేర్చుకొన్నారు. 92 వేల రూపాయలు స్వల్ప వ్యవధి అప్పులు మంజూరు చేశారు.

కాకినాడలో ఉత్తరాల బట్వాడాకు కొత్త సౌకర్యం

కాకినాడ, సెప్టెంబర్ 13: సెప్టెంబర్ రెండవ తేదీనుంచి ఇక్కడ నాలుగవ డెలివరీ కార్యాలయం ప్రారంభించారు. గాంధినగరం నట్ పోస్టుఆఫీసును డెలివరీ కార్యాలయంగా మార్చారు. కాకినాడ తపాలా కార్యాలయాల ఇన్‌స్పెక్టరు శ్రీ వి. సూర్యనారాయణమూర్తి బట్వాడా కార్యాలయానికి లాంచనప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు. గాంధినగరం, రామారావు పేటల కు యిది ఉపయోగపడ్తుంది. దానికి కాకినాడ —4 అని జోన్ నెంబర్ యివ్వారు.

పాలకి లీక్ విజయవాడలో జరిమానాలు

విజయవాడ, సెప్టెంబరు 13 : పెన్నులో కట్టి చేసిన నేరానికి ఉప్పూరి పేరయ్యకు ఆరు నెలలు జైలు శిక్ష, వేయిరూపాయల జరిమానా విధించి నట్టు రెండవ ఎడిషనల్ జ్యూడిషియల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం. బుచ్చిరాజు తీర్పు చారు.

కట్టి చేసినందుకుతోటి ప్రకాశరావు, శివరాత్రి వీరభద్రయ్య, దీనువరపు అప్పలస్వామ్యలకు ఒక్కొక్కరికి అయిదు వందల రూపాయల జరిమానా విధించారు. అది చెల్లించని పక్షంలో ఆరు నెలల జైలు శిక్ష విధించారు. ఈ నేరములను విజయవాడ పురపాలక సంఘం పబ్లిక్ హెల్త్ ఇన్‌స్పెక్టర్లు దాఖలు చేశారు.

పిరుపూరు తాలూకా శాలివాహన సంఘం

విజయవాడ, సెప్టెంబరు 13:కృష్ణాజిల్లా పిరుపూరు తాలూకా శాలివాహన సంఘం మహాసభ విస్తృతస్థాయిలో ఎటిపల జరిగింది. శ్రీ కాసర్ల శివరెంగం అధ్యక్షత వహించారు.

సుట్టి పరిశ్రమదారుల సాధకబాధకాలను పరిశ్రమాభివృద్ధిని గూర్చి అర్థనైజింగ్ కార్యదర్శి డాక్టర్ జి.ఎ.వేషయ్య, శ్రీ అయితాపురం వెంకయ్య మొదలగువారు వివరించారు.

శ్రీ కొల్లా ఆంజనేయులు సందన సమర్పణ చేశారు.

కోతకు గురయిన గోదావరి లంకలు

ఇళ్ళ స్థలాల కోసం నిర్వాసితుల విజ్ఞప్తి

రాజమండ్రి, సెప్టెంబరు 13: తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురంతాలూకా, పోలవరం, కుమ్మరిలంక, కుమ్మరిలంక, ఇమ్మడివారిలంక, అనపర్తిపురం తాలూకాలో మరికొన్ని గ్రామాలవారు కొనిన్యూ సంత్రటి యిటీవల విరితపత్రం సమర్పించారు.

1963 నుంచి గోదావరిన్లో తమ సొంత గ్రామాలు కోతకు గురయి ఇళ్ళస్థలాలు, పశువులశాలలు భూములు మొత్తం గంగపాలయ్యాయని పేర్కొన్నారు. రామచంద్రపురం తాలూకాలోని రోలుమిల్లి,కపిలేశ్వరపురంకొనిన్యూ గ్రామాలకు కొత్తపల్లి తాలూకాలోని వానపల్లి, కొనిన్యూ గ్రామానికి తమ శివారు గ్రామాలు చెందినవిగా పేర్కొన్నారు. భూములు మొత్తం నదికోతకు గురయినవన్నారు.

రాజమండ్రిలోని రామకృష్ణమిషన్‌వారు 42 యిళ్ళస్థలాలను మాత్రమే మంజూరు చేశారు. ఇంకామూడు వందల కుటుంబాలకు గృహవసతి లేదు. అందువల్ల యిళ్ళస్థలాలు మంజూరు చేయాలని కోరారు. పాకలువేసుకోవడానికి ఆర్థిక సహాయం కావాలన్నారు.

కోతకు గురయిన భూములకు తాముకిస్తు చెల్లించలేమని అందువల్ల శిస్తు బకాయిలను రద్దు చేయించవలసిందిగాను వారు మంత్రిని కోరారు.

తాము వ్యవసాయ సంబంధంగా నాలుగు సహకార సంఘాలు ఏర్పరుచుకున్నామని, సహకారంతో ఆ సంఘాలకు భూములు కౌలుకు యిప్పించాలని కోరారు. తిరిగి లంకమేటవేసి నప్పుడు యిచ్చింది రాకుండా వేస్తేరు పట్టాలు యిప్పించాలన్నారు. (స్వ.వి.)

— — —:o: — — —

తాడికొండలో సహస్ర సుబాబిచేకిం

తాడికొండ, సెప్టెంబరు13: వరుణదేవుని కరుణకోసం స్థానిక శ్రీ మూలస్థాన్నేశ్వరస్వామి వారి దేవాలయంలో ఇటీవల 20 మంది వేద పండితులతో సహస్రసుబాభిషేకం, లక్ష బిల్వార్చన, సప్తశతి ఆమ్నాయాలకి లక్ష కుంకుమార్చన జరిపారు. ఋష్యశృంగుని విగ్రహానికి పూలతో గింపు జరిపి, ప్రత్యేకించి జపం చేయించారు. సుందరకాండ, విరాటపర్వాదుల పఠనం జరిగింది. పంచాయతీ సర్పంచ్ శ్రీ మంచికల పూడి సుబ్బారావు, దేవాలయాల కార్యనిర్వాహణాధికారి శ్రీ పువ్వాడ సాంబశివరావు, శ్రీ మాజేటి సరసింహారావుల ప్రత్యక్ష సర్వేక్షణ క్రింద ఈ కార్యక్రమం జరిగింది. శ్రీ వేణుగోపాలస్వామి ఆంజనేయస్వామి, చెన్నకేశ్వరస్వామి దేవాలయాల వారు కూడా సహస్రనామార్చన జరిగింది. వర్షాలు ప్రారంభమైనవి. 2, 3 తేదీలు శ్రీ గిరికేశ్వరస్వామి వారి ఆలయంవారు కూడా పెద్ద పూజలన్నీ జరిగాయి.

తెలంగాణలో భూగర్భ జలాధారాల అన్వేషణ

సత్వర చర్యలకై ప్రభుత్వానికి ప్రాంతీయ కాంగ్రెసు సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13—తెలంగాణ ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ, నిన్న ఇక్కడ గాంధి భవన్‌లో సమావేశమై, తెలంగాణలోని భూగర్భ జల సంపదను కనుగొనేందుకు భూగర్భ సర్వే జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

భూగర్భ జల సంపదను వెలికితీసేందుకు రిగ్గులను, బోరింగు యంత్రాలను త్వరగా కార్యక్రమాలకు వెంటనే ఉపయోగించాలని ఈ కమిటీ కోరింది.

తెలంగాణలో దుర్భిక్ష పరిస్థితులను గురించి ఈ సమావేశంలో పరిశీలించారు.

తెలంగాణలో పెద్దఎత్తున సాగునీటి ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టి త్వరితంగా పూర్తి చేయాలని నీటి కాల్వలు, చెరువులకు మరమ్మతులు చేపట్టాలని ఈ కమిటీ విజ్ఞప్తి చేసింది.

వాగ్దాన ప్రణాళికలో పేర్కొనకం. చిన్న నీటి పారుదల పథకాలను, గ్రామీణ సమృద్ధీకరణకు ఈ కమిటీ సూచనలు చేసింది.

ఈ కమిటీ తరపున ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని, సమగ్రమైన మెమొరాండం సమర్పిస్తుంది.

ఈ కమిటీ చేసిన మరి కొన్ని సూచనలు : ప్రతి పంచాయతీ ప్రాంతంలోను చౌక డిపోలు తెరవాలి. తెలంగాణలోని ప్రతి పంచాయతీ సమితికి, ఆ ప్రాంతంలోని అవసరాలు తీర్చడానికి కనీసం ఒక 'ఎంబర్—కంప్రెసర్'ను అందజేయాలి. వృత్తి సౌకర్యాలు గల పథకాలు చేపట్టడానికి ప్రభుత్వం వెంటనే అధికమొత్తాలలో డబ్బు మంజూరు చేయాలి. వ్యవసాయదారులకు తక్కువ బుణాల మంజూరుకై ఎలాంటి జాగు లేకుండా డబ్బు మంజూరు చేయాలి.

తక్కువ ధరా కోపరేటివ్ బుణాలను, లేక రెవిన్యూ బకాయిలను వసూళ్ళు చేయడాన్ని వెంటనే నిలిపివేయాలి. పశువుల మేతకు అటవీ ప్రాంతాలను అనుమతించాలి. పశుగ్రాసాన్ని పెద్ద మొత్తాలలో దిగుమతి చేయాలి.

తెలంగాణ ప్రాంతం తీవ్ర కష్టపరిస్థితిలో వున్నదని పక్షాలు పేర్కొన్నారు. ఈ సమావేశానికి శ్రీ చొక్కారావు అధ్యక్షత వహించారు. (స్వ.వి.)

తూర్పు గోదావరికి ప్రభుత్వ సహాయం

మంత్రి శ్రీ వి. బి. రాజు వివరణ

రాజమండ్రి, సెప్టెంబర్ 13: రాష్ట్రంలో ఈ సంవత్సరం 20 జిల్లాలలో దుర్భిక్షం వల్ల నష్టం 426 కోట్ల మేరకు సంభవించిన దెవిన్యూమంత్రి శ్రీ వి.బి.రాజు ఇటీలరాజానగరంలో సమర్పించిన వినతి పత్రానికి సమాధానం చెప్తూ అన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ముప్పిడగడ భీమరాజు, శ్రీ కాంద్రు పేరయ్య, శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ వన్. ఆర్. వి. వి. కృష్ణంరాజు ఎం. ఎల్. ఎలు సమర్పించిన వినతిపత్రాలు చేసిన విజ్ఞప్తులకు మంత్రి సమాధానం చెప్పారు. క్షామ నివారణ కార్యక్రమాలకు తూర్పుగోదావరి జిల్లాకు రూ: 50 లక్షలు మంజూరు చేశారని, ఉద్యోగులు, ఏంచాయితీరాజ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు దుర్భిక్ష శాంతి నివారణకు పర్యటించుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వోద్యోగులతో సహకరించాలన్నారు. ప్రతి గ్రామంలోను చౌకడిపోలు నెలకొల్పి తిండిగింజల విషయంలో బ్లాక్‌మార్కెట్ జరుగకుండా చూడాలన్నారు.

వాగులవాడు మంచినీటి పథకానికి కేంద్రం నుంచి లంకా సాంకేతిక సంబంధమైన మంజూరు రాలేదని పంచాయితీరాజ్య మంత్రి శ్రీ తోటరామస్వామి చెప్పారు. గోట్టపుబావులు, బోరింగ్ పంపులు నిర్వాహకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దుర్భిక్ష ప్రాంతాలలో సహకార బ్యాంకులు రైతులకు కేటాయించిన ఋణాలు సద్వినియోగపరిచి అప్పులుగా మార్చబడుతాయని అన్నారు.

రాజానగరం ప్రజల తరపున శ్రీ పెద్దలంక సత్యనారాయణమూర్తి వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి మంచినీటి సౌకర్యం విషయమై ప్రస్తావించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి.పి. ఎ. కె. సత్యనారాయణరావు కూడా ప్రసంగించారు.

పథకం కన్వీనర్ డి. ఎస్. రాజు ఎం. పి. అధ్యక్షత వహించారు. పాతుంగపాడు సర్పంచ్ శ్రీ పుణ్యమూర్తి రామచంద్రరావు సందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

425 గ్రామాలలో అనావృష్టి పరిస్థితి

పశ్చిమగోదావరి జిల్లాలో సహాయ కార్యక్రమాలు : ఐ. జె. నాయుడు వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

ఏలూరు, సెప్టెంబర్ 13 : పశ్చిమ గోదావరిజిల్లాలో అనావృష్టి ప్రాంతాలలోనూ కార్యక్రమాలు మరింత కోల్పు ఆయిన మంటుందని రెవిన్యూ బోర్డు సభ్యులు, సందర్శితరాజ్య పశ్చిమ శ్రీ ఐ.జె. నాయుడు మిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో పేర్కొన్నారు. మంచినీటి సౌకర్యం, పశుగ్రాసం, బుణాలు, కమ్యూనిటేషన్‌లు మొదలయిన వాటికి పై మొత్తం కావలసి ఉంటుంది.

కూలీలకు ఉపాధి కల్పించడానికి ఈ జిల్లాలో 31 లక్షలు వెచ్చించడం జరిగిందన్నారు. అవసర పరిస్థితి దృష్ట్యా, కొత్త కేటాయింపు చేయగలరా కొత్త పనులు చేబూనవలసిందిగా కలెక్టరును కోరారు.

జిల్లాలోని 425 గ్రామాలు అనావృష్టికి గురయినాయి.

ఇటీవల వర్షాలు అంతటా విస్తరించలేదు. అవి మంచినీటి కుటకలను నివారించడానికే కొంతవరకు ఉపయోగపడినాయి. అవి ఖరీఫ్ పంటలకు తోడ్పడలేదు.

జొన్న, సెనగ, ఉలవ, నువ్వు విత్తనాలు రైతులకు సరఫరా చేస్తారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలనుంచికూడా విత్తనాలు తెప్పిస్తారు. రైతులకు పశుగ్రాసం ఇచ్చే ఏర్పాటు కలెక్టరు చేస్తారు. సబ్సిడీ రేట్లకు పశువుల ఆహారంకూడా సప్లయి చేస్తారు.

అవసరమైన చోట్ల చౌక డిపోలను కలెక్టరు ప్రారంభిస్తారు. జిల్లానుండి ఇతర రాష్ట్రాలకు ధాన్యాలు ఎగుమతిని నిలిపివేశారు. అయితే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఎగుమతులు నిలుపుదల చేయమని కోరడం సమంజసం కాదన్నారు. అవసరమైన చోట్ల పంచాయతీలు లాభ నష్టం లేని ప్రాతిపదికపై బియ్యం కొనుగోలు చేసి బీదలకు విక్రయించడానికి నిధులను వినియోగించవచ్చునన్నారు. బాలురుల గ్రామాలలో మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయాలన్నారు. వికాసపట్నంలో జరిగిన ప్రాంతీయ సమావేశంలో ఈ అంశాలు చర్చిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరుగుతుంది.

ఏలూరు పట్టణంలో మంచినీటి సరఫరాను కొత్తగా పెరుగుతున్నదనుకుంటిందిగా శ్రీ మూలి వెంకటనారాయణ కోరారు.

— — —:o: — — —

తణుకు రెడ్‌క్రాస్ సంఘం సమావేశం

తణుకు, సెప్టెంబర్ 13 : కొవ్వూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎస్.ఎస్.ఎం. శాస్త్రి అధ్యక్షతను 5వ తేదీ సాయంకాలం తాలూకా ఆఫీసులో సమావేశమై దిగువ ప్రముఖులతో రెడ్‌క్రాస్ కమిటీని ఏర్పాటుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఆల్.డి.ఒ. శ్రీ ఎస్.ఎస్.ఎం. శాస్త్రి, ఉపాధ్యక్షులు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్, కార్యదర్శి శ్రీ చిట్టూరి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి డా. తేతలి సీతారామయ్య, కోశాధికారి శ్రీ మూలి వెంకటసోమరాజు, సభ్యులు శ్రీయుతులు డా. తణుకు భాస్కరరావు, గొల్లపూడి సూర్యనారాయణ, నడింపల్లి తిరుపతిరాజు, మల్లిన రామచంద్రరావు.

తణుకులో సబ్‌కోర్టు

న్యాయశాఖమంత్రి శ్రీ తానేటి వీరరాఘవులును శాసనసభ్యుడు శ్రీ గన్నమని నారాయణమూర్తి, శ్రీయుతులు చిట్టూరి వెంకటేశ్వరరావు, జిల్లా అప్పారావు, నడింపల్లి తిరుపతిరాజులు కలుసుకుని చిరకాలంనుండి రణుకులో సబ్‌కోర్టు కావాలని చేయుచున్న విజ్ఞప్తులను ఆయన దృష్టికి తెచ్చిన మీదట న్యాయశాఖ మంత్రి రాయబారం సావధానంగా విని ఈ సంవత్సరం అక్టోబరునుండి సబ్‌కోర్టు పనిచేయడం ప్రారంభించుటకు వాగ్దానం చేశారు అని శాసనసభ్యులు శ్రీ గన్నమని నారాయణమూర్తి మా విలేఖరికి తెలియజేస్తున్నారు.

కమ్యూనిస్టుల ఉద్యమాలు

కాకాని పిలుపుకి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13—ఆంధ్రప్రదేశ్ తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు తొలగిన ఈ సమయంలో కమ్యూనిస్టులు ప్రారంభించే దళాలు, లేదా ఉనికి ఉద్యమాలేవీ అర్థంచేసుకోవడం లేదనీ, ప్రజాపక్షమని పి. పి. ఐ. అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం చేసు ప్రజలకు పిలుపునిచ్చారు.

సమితులు కమ్యూనిస్టు పార్టీ నిర్ణయాలు చేసిన ప్రజా సేవాదళం గురించి ఆయన ప్రస్తావించారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఈ దళం సేవచేసే దళంకాదని, అతివాదులు ప్రారంభించినా ఉద్యమాలు ప్రారంభించినా ఈ దళాల లక్ష్యం ఒకటేనని, అది సాంఘిక పూరితమైన పేరా న్ని ప్రజలపైన చేయడమని ఆయన చెప్పారు. కమ్యూనిస్టులు ఏర్పాటు చేసే ఆకలి ప్రదర్శనలు వంటి వాటితో ప్రజానీకం పోల్గొనరాదని, ప్రస్తుత ఆహార సంక్షోభం సమయంలో ఈ రాజకీయ పక్షాలు ప్రదర్శించే ఆందోళన పూరితమైన దోరణులను నిరుత్సాహపరచాలని ఆయన అన్నారు. అయితే దుర్భిక్షాన్ని ఎదుర్కొనడంలోను, సహాయాన్ని అందజేయడంలోను ప్రభుత్వంతో ఈ పక్షాలు చేరాలు కలపడం హర్షదాయకం కాగలదన్నారు. ఆందోళన పడవలసిన అవసరంలేదన్నారు.

భూగర్భ జలాన్వేషణకు చర్యలను శీఘ్ర గతిని అమలు పరగడంలో రాష్ట్ర ప్రభుత్వం తటపటాయించదని తాను విశ్వసిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.

— — —:o: — — —

ఇద్దరు ప్రసిద్ధ ఆంధ్ర హిందీ రచయితలకు సన్మానం

హైదరాబాద్, సెప్టెంబర్ 13—తెలుగు మాతృభాషగా వున్న ఇద్దరు ప్రముఖ హిందీ రచయితలను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు సన్మానిస్తున్నారు. ప్రముఖ హిందీ రచయితలను సన్మానించే పథకం కింద వారికి సన్మానాలు జరగాలని నిర్ణయం జరిగింది.

ఈ పథకం కింద 1968—69 లో శ్రీ జి. సుందరరెడ్డి (ఆంధ్ర విశ్వవిద్యాలయం) శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి (దక్షిణ భారత హిందీ ప్రచారసభ) గార్లను సన్మానించాలని నిపుణుల సంఘం నిర్ణయించింది. వీరికి నగదు బహూకరణ కూడా జరుగుతుంది.

1968

ది ఇష్పాత్, కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ హౌస్, 12 ఫారెస్ట్, రిక్లమేషన్ రోడ్, బొంబాయి-1

పోర్టు బ్లయర్ / మద్రాస్

S.S. స్టీల్ ఆఫ్ బాంబే

పోర్టుబ్లయర్ నుండి 9-1968 తేదీ ఉదయము మద్రాస్ రేవుకు నౌక చేరి రేవు వెంటనే (యూనిలోడింగ్) దింపబడును. పోర్టు బ్లయర్ నుండి ఎయిర్ మెయిల్ ద్వారా సేకరించిన వివరములకు ఏజెంట్లు

కె.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో

41 లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

టెలి: 25756 తంతి: SHIPINDIA

(5 Lines

నెల్లూరుజిల్లా, కందుకూరు గ్రామ పంచాయతీ

వేలంనోటీసు

ఈ క్రింది పాక్కలకు బహిరంగముగా 25—9—68 ది సాయంత్రము 3 గంటల నుండి వేలంపాట పరిష్కరింపబడును. వివరములు పంచాయితీ కార్యాలయమునందు అడిగి తెలిసికొనవచ్చును

క్రమ నెం.	వేలము ఎవరము	ధరావతు రు
1.	8 మార్కెట్టు రూములు కొక్కొక్కరూమునకు ధరావతు 68 సం॥ము సవంబరు ఒకటవ తేది నుండి 3 సం॥ల కాలము వరకు కూరగాయలు మాంసము, చేపలు, పూర్కెట్టు నందు రూములు వేసికొనుటకు 1968సం॥లు అక్టోబరు 1వ తేది నుండి 1969 సం॥ము మార్చినెల 31వ తేదివరకు	100,
	పాత్రుడుహాల్ నందు రూములు వేసికొనుటకు పాక్కు 1968 సం॥ము అక్టోబరు 1వ తేది నుండి 1969సం॥ము మార్చి 31వ తేదివరకు	150
		50

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

కందుకూరు గ్రామపంచాయతీ

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No 37

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms., indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 14th October 1968 (28th October, 1968 for applicants from abroad and for those in the Andamans and Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands).

పాకిస్తాన్ రష్యా సైనిక సహాయంవల్ల హాని

—సింహళ పత్రిక హెచ్చరిక

కొంంబో, సెప్టెంబర్ 13 : పాకిస్తాన్, రష్యాలు కుదుర్చుకొన్న ఆయుధాల సరఫరా ఒప్పందంవలన ఆసియాలోని బలాబలాల సమతుల్యత తలక్రిందులుకాగలదని సింహళంలోని పలుకుబడి గల డైలీన్యూస్ పేర్కొన్నది.

భారత్—రష్యా దేశాలు న్యూఢిల్లీలో జరుపుతున్న ద్వైపాక్షిక సమావేశాలపై నిన్న జరిగిన సంపాదకీయం వ్రాస్తూ, పాకిస్తాన్, రష్యాం ఆయుధ ఒప్పందం గురించి యీ చర్చలలో ప్రస్తావించే అవకాశం వున్నట్లు ఆ పత్రిక పేర్కొన్నది.

పాకిస్తాన్‌ను చైనాకు దూరంగా గొనిపోవటానికి రష్యా ఆయుధాలను సరఫరా చేయటానికి సిద్ధపడి వుండవచ్చు. అయితే సరాయిదేశాలకు నష్టం కలిగించే పద్ధతిలో అగ్రరాజ్యాలు తమ విదేశాంగ విధానాలను రూపొందించరాదు అని డైలీన్యూస్ స్పష్టం చేసింది.

ఈ విషయంలో భారత్ చెందుతున్న ఆందోళన సమంజసమే. పాకిస్తాన్ అధికారులు ఏమి చెబుతున్నప్పటికీ తమ సైన్యానికి ఆధునిక ఆయుధాలు సమకూర్చటానికి పాకిస్తాన్ విపరీతంగా ధనం ఖర్చుపెడుతున్నది.

భారతదేశం తమకు అతి పెద్ద శత్రువని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ భావిస్తున్నారు లండనులోనే భారత వ్యతిరేక అయిన చైనా కూడా ఆయనకు మిత్రదేశంగా మారింది అని ఆ పత్రిక వివరించింది.

సైనిక అవసరాలకై భారత్ చేస్తున్న ఖర్చు గురించి యీ పత్రిక వ్యాఖ్యానిస్తూ పాకిస్తాన్‌వరెనాక, భారతదేశానికి అతి బలవంతమైన శత్రువు చైనా పొరుగున వున్నది. చైనా ఆలోచనలు, చర్యలు అనూహ్యం. చైనా—భారత్ యుద్ధం తరువాత అన్ని జాగ్రత్తచర్యలు భారత్ గైకొనటంలో ఏమీ తప్పులేదు అని వ్రాసింది.

భారతదేశానికి పాకిస్తాన్‌కూడా ఒక బెదరే నని డైలీన్యూస్ పత్రిక వ్యాఖ్యానించింది. పాకిస్తాన్ నాయకులు యిటీవల చేస్తున్న ప్రకటనలు పరిశీలిస్తే, కాశ్మీరుపై వారి వైఖరి కటినమైనట్లు, తెలుస్తుంది అని డైలీన్యూస్ సంపాదకీయం పేర్కొంటున్నది.

—:o:—

రాజస్థాన్ నరబలి సంఘటన

ప్రధాని తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 : రాజస్థాన్‌లో ఒక గ్రామంలో చెరువు త్రవ్వకం ప్రారంభించే ముందు కంట్రాక్టరు 12 సంవత్సరాలబాలుని బలియిచ్చిన సంఘటనను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తీవ్రంగా నిరసించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాకు ప్రధాని ఒక లేఖవ్రాస్తూ పై ఘోర సంఘటన విని తాము నిర్ఘాంతపోయామని పేర్కొన్నారు.

బాలుని బలి యివ్వటం అతి క్రూరమైన అమానుష చర్యఅని ప్రధాని నిన్న వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

బాలుని బలియిచ్చిన సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం ఒక మామూలు నేరంగా పరిగణించరాదు. బలి యిచ్చిన నారిని గాక యీ సంఘటనతో ఎట్టి విధమైన సంబంధం వున్నవారినైనా సరే రాష్ట్ర ప్రభుత్వం అరెస్టుచేసి గట్టి పర్యవసానాలు తీసుకోవాలని శ్రీమతి గాంధి కోరారు.

బాలుని కుటుంబానికి తమ సానుభూతి అందజేయుమని ప్రధాని రాజస్థాన్ ముఖ్యమంత్రిని కోరుతూ, బాలుని తండ్రికి యివ్వవలసింది 1000 రూపాయల చెక్‌ను కూడా పంపించారు. (యు. ఎన్. ఐ.)

ఢిల్లీ పోలీసులచే దొంగ బంగారం

కైంకర్యం : బందిపోటులో లాలూచీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 : దొంగ బంగారంలో హాట్ పుచ్చుకున్నందుకు, బందిపోటు దొంగతనంలో జోక్యం ఉన్నందుకు, ప్రజలపై దుర్వర్తనం చేసినందుకు ఎనిమిదిమంది పోలీసు అధికారులు నిన్న, మొన్న అక్కడ సస్పెండ్ అయినారు.

గతవారం న్యూఢిల్లీ రైల్వే స్టేషనులో ఒక మహిళా ప్రయాణికురాలి వద్దనుంచి స్వాధీనపరుచుకున్న 54 వేల రూపాయల విలువైన 27 దొంగ బంగారపు 'బిస్కత్తు'లను ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఒక హెడ్ కానిస్టేబుల్ నలుగురు కానిస్టేబుల్స్ తమ వద్దనే ఉంచేసుకున్నారని, ఆ తర్వాత ఆ మహిళను వదలివేశారని ఆరోపించబడింది.

ప్రతిభావంతమైన సేవలకు రాష్ట్రపతి పోలీసు పతకం పొందిన పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ (రైల్వేలు,నేరాలు)కూడా ఆ 'బిస్కత్తు'లలో వాటా తీసుకున్నారని ఆరోపించబడింది. ఆయన ఇది జరిగిన కొన్నాళ్లకు మరణించారు.

దక్షిణ ఢిల్లీ ప్రాంతంలోని కొందరు దుకాణదారులను, నివాసస్థలను చావగొట్టారన్న ఆరోపణపై మరి ఇద్దరు కానిస్టేబుల్స్ సస్పెండ్ చేయబడ్డారు. నిన్నరాత్రి రక్షణకాలపిలో జరిగిన బందిపోటులో దోక్యం ఉన్నందుకు హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్ చేయబడ్డాడు.

కర్నాల్ ఓట్లం మొత్తం లెక్కింపు

సుప్రీం కోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: 1967 సార్వత్రిక ఎన్నికలో కర్నాల్—2 లోక్‌సభ నియోజక వర్గంలో పోలైన వోట్లన్నిటి లెక్కింపు చేపట్టినా సుప్రీంకోర్టు ఆదేశించింది.

ఆ నియోజక వర్గంలో 203 వోట్ల తేడాతో వోడిపోయిన స్వామిరామేశ్వరానంద్ దాఖలు చేసిన అప్పీలుపై ప్రధానన్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా, న్యాయమూర్తి శ్రీ జి. కె. మిత్తర్‌లు నిన్న యీ ఆదేశం జారీ చేశారు.

తాముపెట్టుకున్న ఎన్నికల దరఖాస్తుపై పంజాబు హర్యానా హైకోర్టు యిచ్చిన తీర్పుపై స్వామిరామేశ్వరానంద్ సుప్రీం కోర్టులో అప్పీలు చేశారు.

స్వామిరామేశ్వరానంద్‌పై గత సార్వత్రిక ఎన్నికలో శ్రీ సుధూరామ్ 203 వోట్ల తేడాతో విజయం పొందినట్లు ప్రకటించబడింది.

స్వామిరామేశ్వరానంద్ దాఖలు చేసిన అప్పీలుపై ఆ నియోజకవర్గంలో కొన్ని కేంద్రాలలో పోలైన వోట్లను లెక్కించటానికి సుప్రీంకోర్టు యిద్దరు న్యాయమూర్తులను ప్రత్యేకంగా కోగడ నియమించింది.

ఆ న్యాయవాదులు జరిపిన లెక్కింపు ఫలితంగా వోట్ల లెక్కింపు సరిగ్గా జరుగలేదని స్పష్టమైనట్లు ప్రధాన న్యాయమూర్తి తమ ఆదేశంలో అన్నారు. ఒక అభ్యర్థి వోట్లు మరో అభ్యర్థికి చెందినవిగా లెక్కించినట్లు అనేక వోట్లు బయటపడింది. వోట్లు లెక్కించిన ఎన్నికల అధికారులు వారి బాధ్యతను జాగ్రత్తగాను, చిత్తశుద్ధిలోనూ నిర్వహించలేదని స్పష్టమవుతున్నది.అని న్యాయమూర్తులు తమ ఆదేశంలో పేర్కొన్నారు.

అణ్వస్త్రరహిత దేశాల భద్రతకు హామీ

అణ్వస్త్రదేశాలకు జెనీవాసభలో భారత్ విజ్ఞప్తి : అగ్రరాజ్యాలపై ఇజ్రేల్ విమర

జెనీవా, సెప్టెంబర్ 13

అణ్వాయుధాలు లేని దేశాలు అణ్వస్త్రవ్యాప్తి నిషేధ ఒప్పందంపై సంతకాలు చేసినా చేయకపోయినా అణ్వాయుధాలు గల దేశాలు ఆ దేశాల భద్రతకు హామీ యివ్వాలని భారత్ నిన్న కోరింది.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధ ఒప్పందంపై సంతకం చేయడానికి నిరాకరించిన దేశాలలో భారత్‌కూడా ఉన్నది.

అణ్వస్త్రరహితదేశాల మహాసభలో, భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎం. ఎ. హూసేన్ మాట్లాడుతూ, అణ్వస్త్ర నిరాయుధీకరణ ద్వారానే సమరానికి నిజమైన భద్రత సాధ్యమని పేర్కొన్నారు.

ఇది జరిగేవరకు, యితరదేశాల భద్రతకు హామీగా యివ్వడం అణ్వస్త్రాలుగల దేశాల బాధ్యత అని ఆయన చెప్పారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన అణ్వస్త్ర దేశాలు అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్, భద్రతామండలిలో ఒప్పందంపై సంతకాలు చేసిన యితరదేశాలకు మాత్రమే హామీలు యిచ్చాయి.

అణ్వాయుధాలులేని ఏదేశమైనా, అణ్వస్త్ర దాడికి గురిఅయితేగాని, లేదా అలాంటి బెదిరింపు జరిగితేగాని, అణ్వాయుధాలకు మందిలో సభ్యదేశాలు ఆ దేశానికి సహాయపడడం ఆదేశాలు ఖచ్చితమైన బాధ్యత అని భారత్ అభిప్రాయపడుతున్నదని శ్రీ హూసేన్ చెప్పారు.

నిరాయుధీకరణకోసం కృషిజరగ గలదని అణ్వస్త్రవ్యాప్తి నిరోధ ఒప్పందంలో హామీ పుట్టుపుట్టికే, వాస్తవంగా అణ్వాయుధాలపోటీ తీవ్రతరం చేయబడుతున్నదని భారత ప్రతినిధి అన్నారు.

ఒప్పందంపై సంతకం చేయని మరొక దేశం ఇజ్రేల్‌కు చెందిన ప్రతినిధి మాట్లాడుతూ, అణ్వస్త్రరహితదేశాలుగా గుర్తింపు పొందిన అయిదు దేశాలలో మూడు దేశాలకు మాత్రమే ఒప్పందంలో సంబంధం ఉన్నదని, తన దేశానికుగల ప్రత్యేక హక్కులు, అధికారాలు కొనసాగేందుకు, మిగతాదేశాలు శాశ్వతంగాగాని, లేదా కనీసం మరో 25 ఎండ్లవరకైనాగాని హింసకులకి భ్రష్టం చేసేందుకు ఈ ఒప్పందం రూపొందించబడిందని పేర్కొన్నారు.

'విశ్వాసం' ప్రాతిపదికగా నిరాయుధీకరణ కోసం కృషివేయడానికి అణ్వస్త్రరహిత దేశాలు నడుముకట్టినవని, అణ్వదేశాల రాజకీయ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రత గౌరవం చూపాలన్న సమితి నిబంధనావళిలోని సూత్రాలను అన్నిదేశాలు గౌరవించి, అంతర్జాతీయమైన విశ్వాసంతో కూడిన వాతావరణం ఏర్పడినప్పుడే యిది సాధ్యమని ఆయన చెప్పారు.

—:o:—

టోక్యో, సెప్టెంబర్ 13 : విశాల్ విశ్వ విద్యాలయం సమావేశంలో 6000 మంది విద్యార్థులకు. 1500 మంది పోలీసులకు మధ్య నిన్న జరిగిన పోరాటంలో 89 మంది గాయపడ్డారు.

ఉబ్బసమందనకు మందులిత

ఉబ్బస వ్యాధిని నివారించే ఒక మందు మూలికను, రాజస్థాన్‌కు చెందిన రాజకీయ, సాంఘిక నాయకులగు శ్రీయుత శంభూనాథ్ గారి మనుమరాలు శ్రీ కేశవ్ మోహన్‌లాల్ గారికి వీలయిన బంధువులు బహుమతిగా ఇచ్చారు. ఈ మూలిక శ్రీ శంభూనాథ్ గారికి ఒక సాధువుచే బహుమతిగా లభించినదనీ, వారికి 40 సంవత్సరాల రోగులు ఉచితముగా సంపాదించబడినది. వారి విస్తృత సేవకు ప్రతిఫలముగా ప్రభుత్వ ఉచిత వైద్యము ఈ మూలికను ఈయబడినది. కాని వారు యీ మూలికను తమ మనవరాలికి అప్పగించి వ్యాధిగ్రస్తులకు ఈ మూలికను నిర్వహించుచున్నారు. కాని, వీరికలుగు ధనికులను పిల్చికొనుచు ఈ యుత్తమ కార్యసాధనకై ఎరాళములోనగు అభ్యర్థించుచున్నారు. ఈ మూలికను కేవలము 3 మోతాదులు పుచ్చుకొన్నంతనే అనేక మంది ఉబ్బసవ్యాధి పీడితులు, దీర్ఘకాల రోగులతో నయమై స్వస్థతపొందిరి. రోగబాధితులు ఈ మూలికకొరకు ఇంగ్లీషులో వ్రాయండి.

SRI KESHAV MOHAN LAL
5, Haralaldas Lane,
Jorabagan Park, West
CALCUTTA-6 (INDIA)

1961లో, పశ్చిమ బెంగాల్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టము క్రింద రిజిస్టరైన బాబూ శ్రీ శంభూనాథ్ సేవాకేంద్రముచే ఉబ్బసవ్యాధి పీడితులకొరకై రోగులనుండి డాక్టర్లనుండి మెడికల్ ప్రాక్టీషనర్ల నుండి విరాళముల వలన ప్రచురించబడినది.

ఆకాశవాణి

తెనుగులో వార్తలు: ఉ.7.00 మ.1.50, సా.7.00.ఆంగ్లంలో వార్తలు ఉ.6.40, 8.00 మ.1.30, సా.6.00, రా.8.00

ఆదివారం, సెప్టెంబరు 15

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)
6.30 వందేమాతరం 6.10 భక్తి 6.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.35 తిరుమల 7.55 సూక్తిముక్తావళి 8.00 సాంఘికం.
మ.—12 30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగుల్లో 1.40 చిత్రమీమ 2.15 బాల మోదం 3 00 హిమశిఖరం.
సా.—5 55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 అమరరాజ చరిత్ర 6.45 వెలుగుబాట 7.15 సినీమలు 7 45 సరస వినోదిని 8.15 సమరగం 8 30 ఎస్. పి. హెచ్. కృష్ణమూర్తులు వయోలిన్ 10.35 జనగణమన.

హైదరాబాద్—బి

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
5.55 నుండి రా: 10.40 వరకు

(283 మీటర్లు)
2.00 చిత్రమాలిక 2.20 సుగంధం 3.00 ఉద్యోగికి 7.30 పద్యం 8.00 పాశ్చాత్య సంగీతం 8.15 బిస్మిల్లాఖాన్, బృందం 9.00 చిత్ర 10 00 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)
6 00 వందేమాతరం 6.10 భక్తి 6 45 సూక్తిముక్తావళి 6.50 పాలం 7 15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 8.30 బొమ్మరిల్లు.
12 30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగుల్లో.
3 00 హిమశిఖరం 5.55 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు 6.15 అమరరాజ చరిత్ర 6.45 వెలుగుబాట 7.15 సినీమలు 7 45 సరస వినోదిని 8.15 సమరగం 8 30 ఎస్. పి. హెచ్. కృష్ణమూర్తులు వయోలిన్ 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీటర్లు)
6 00 వందేమాతరం 6.50 వాద్య సంగీతం వీణ 7.30 చిత్రగానం 8.00 పెళ్లిసై 10.15 వాద్యసంగీతం 10.30 మధురగీతం 11 55 ప్రాంతీయవార్తలు 12.00 పి. కె. రాజలక్ష్మి గాత్రం 1.00 వీణ 1.30 వాద్యగోష్ఠి 3.00 మీరు కోరిన పాటలు 4 30 గాత్రం.
సా.—6 30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8 00 పి. కె. రాజలక్ష్మి గాత్రం 9.30 విశ్వాసి, తయారుకర్తగారు—సంగీతోపన్యాసం 10 00 వీణ 11.00 జనగణమన.

రాజ్‌దూత్ మోటార్ సైకిల్ స్కీము

నెల 1 కు రు 252 చొప్పున 17 నెలలు చెల్లించవలెను

ముందుగా బండి వలయువారు రు 1250/— కట్టవలెను. అధ్యక్షులందరికి తక్కువ వాయిదాలలో అభించును. కొద్దిమందికి మాత్రమే యీ అవకాశము కలదు

వివరములకు : వై. పుల్లారావు
గీతా మోటార్ ఫైనాన్స్ కార్పొరేషన్,
షాప్ నెం. 296, బాలకోట్లు (వ. గో.)

వార్సా సంధినుంచి అల్బేనియా నిష్క్రమణ

—ప్రధాని షెహూ ప్రకటన

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 13 : వార్సాసంధి నుంచి వైదొలగాలని అల్బేనియా ఉద్దేశిస్తున్నదని, సోవియట్ యూనియన్, దాని మిత్రదేశాలు దాడి చేస్తే అల్బేనియా ఎదిరించి పోరాడగలదని, అల్బేనియా ప్రధానమంత్రి శ్రీ మెహ్మాత్ షియూ తిరానాలో జాతీయ శాసనసభలో చెప్పారు.

'సోవియట్ రివిజనిస్టులు, వారి సేవకులు, బలప్రయోగంతో అల్బేనియాను ఆక్రమించదలిస్తే, ఆత్మరక్షణ చేసుకోవాలని అల్బేనియా (జనాభా 20 లక్షలు) కృతనిశ్చయంతో వున్నదని ఆయన తెలిపారు.

వార్సా ఒప్పందంనుంచి ఉపసంహరించుకునే విషయంపై జాతీయ శాసనసభ శుక్రవారంనాడు నిర్ణయం చేయగలదని తిరానా రేడియో ప్రకటించింది. 1962 నుంచి జరిగిన వార్సాసంధి దేశాల సమావేశాల్లో ఒక్కదానికి కూడా అల్బేనియా ఆహ్వానించబడలేదు.

1961 తో సోవియట్ యూనియన్, చైనామధ్య విభేదాలు వచ్చినప్పటినుంచీ సైద్ధాంతికమైన అన్ని వివాదాలలోనూ అల్బేనియా చైనాను బలపరుస్తున్నది.

అల్బేనియా ఏకాకిగా లేదని, 70 కోట్ల చైనీయులతోనూ పెక్కుమంది నిజమైన స్నేహితులు అల్బేనియాకున్నారని శ్రీ షెహూ ప్రకటించారు.

కేంద్రమంత్రివర్గ పునర్నిర్మాణం

(4వ పేజీ తరువాయి)

ముతో అంత రభసకు కొందరు కేంద్ర మంత్రులకు సన్నిహితులుగా వున్న కేంద్ర కాంగ్రెసు ఎం. పి. లే కారకులని పార్టీ సమావేశాల్లో ప్రస్తావించబడడం— యీ అవాంఛనీయ పరిణామాలు కూడా మంత్రివర్గ పునర్నిర్మాణం సమస్యను కొంత త్వరితం చేసినట్లు అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

అయితే శ్రీమతి గాంధి మనస్సు మాత్రం ఎవరికీ అంతుబట్టడం లేదు. పార్టీలో ఎన్ని సంఘర్షణలు జరుగుతున్నా శ్రీమతి గాంధిమాత్రం ముంతనరకు నిలబ్రొక్కుకొనగలుగుతున్నారు. రాష్ట్రపతి ఎన్నిక పోటీనుంచి మొన్న జెక్ సంక్షోభంవరకు అమె అనుసరించిన విధానాలు అవలంబించిన వైఖరులు యీ వాస్తవాన్నే ఋజువు చేస్తున్నాయి. అందువలన ఒకవైపున తన 'అనుయాయులు' 'సన్నిహితులు' పత్రికలు తెంబో పైపున సిండికేట్ ప్రభువులపైన జెరింపులను ఎదుర్కొంటూనే తాననుకున్న పనులను చక్కచేసుకుపోతున్నారు. మంత్రివర్గ పునర్నిర్మాణం విషయంలో కూడా ఆమె యిదే పద్ధతిని అవలంబిస్తారనేది నిర్వివాదాంశం.

—:o:—

మద్రాసు, సెప్టెంబరు 13 : నగరంలోని అన్ని హోటళ్లలోను తిండిబండారాల ధరలు తలకి 20 నుంచి 25 శాతంవరకు పెరిగాయి.

ఇదివరలో ఎనిమిది పైసల చొప్పున అమ్మబడిన ఇడ్లీ (ఒకటి) ధర పది పైసలకు పెరిగింది. బోండాలు, బజ్జీల ధర 20 నుంచి 25 పైసలకు పెరిగింది.

వైద్యే ఉద్యోగులకు ప్రత్యేక వేతన సంఘం సాధ్యంకాదు

పూదాచా స్పష్టీకరణ : పనిగంటల సవరణకు ట్రిబ్యునల్ వేసే యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: రైల్వే ఉద్యోగులకు ప్రత్యేకంగా వేతన నిర్ణాయక సంఘాన్ని ఏర్పాటు చేయడం సాధ్యంకాదని రైల్వేమంత్రి శ్రీ సి. ఎం. పూనాచా నిన్న స్పష్టం చేశారు.

భారత రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వాసుదేవ్‌తో శ్రీ పూనాచా చర్చించారు. కేంద్ర ఉద్యోగులకు మూడవ వేతన సంఘాన్ని వేయాలని, లేనిపక్షంలో రైల్వే ఉద్యోగులకు వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ జాతీయ సమాఖ్య కార్యవర్గం ఆమోదించిన తీర్మానం సందర్భంగా యీ చర్చ జరిగింది.

మూడవ వేతన సంఘాన్ని నియమించాలన్న కోర్కెపై మాట్లాడుతూ యీ విషయాన్ని జాతీయ కార్మిక వివాదాల సంఘం నివేదిక వచ్చే వరకు వేచిఉండడం మంచిదని శ్రీ పూనాచా అన్నారు.

ఈ కోర్కెను అంగీకరించక పోతే,సమ్మెకు బాలట్ తీసుకొనడం తప్ప తమకు గత్యంతరం లేదని శ్రీ వాసుదేవ్ చెప్పారు. ప్రభుత్వం తన ఉద్యోగుల కందరికీ సంబంధించి వేతన నిర్ణాయక సంఘాన్ని వేయడానికి అంగీకరించకపోతే, కనీసం రైల్వే ఉద్యోగులకైనా వేతన సంఘాన్ని వేయడానికి సమ్మతించాలన్నారు.

జీవన వ్యయసూచి పెరుగుదల ప్రభావాన్ని పూర్తిగా లేకుండా చేయడం వేతనంతో కరువు భత్యం విలీనం ముప్పగు ఇతర విషయాలపై ఉద్యోగుల కందరికీ సంబంధించి ప్రభుత్వం యిదివరకటి నుంచీ పరిశీలిస్తున్నదని శ్రీ పూనాచా తెలిపారు. ఇవి మినహా, మిగిలిన రైల్వే ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను డిపార్టుమెంటల్ స్థాయిలో పరిష్కరించుకోవచ్చు.

పని గంటలను, ఉద్యోగుల వర్గీకరణను సవరించాలన్న సమ్మెకోర్కెలను ప్రస్తావించి యీ విషయమై ఏకసభ్య ట్రిబ్యునల్‌ను నియమించే విషయం ఆలోచనలో ఉన్నదన్నారు.

సంప్రదింపులద్వారా అంగీకారంకుదరని సందర్భాలను పరిష్కర్తృత్వానికి నివేదించాలన్న సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదించాలని శ్రీ వాసవదా కోరారు. ఈ పరిష్కర్త నిర్ణయాలను అవసరమైతే మార్చే అధికారం పార్లమెంటుకు ఉంటుంది. ఈ విషయంలో జవహర్‌లాల్‌నెహ్రూయిచ్చిన హామీని ఆయన పేర్కొన్నారు.

అవసరాల ప్రాతిపదికగా వేతనాలస్థాయిని దశలవారీగా మార్చడమే చేయగలమన్నారు. అయితే వేతనాలు, కరువు భత్యాల సవరణకు మూడవ వేతన సంఘాన్ని వేయడం ముఖ్యమన్నారు.

15 సం. ల పిల్లవాడికి గుండెమార్పిడి చికిత్స

అస్సెన్ (పశ్చిమ జర్మనీ), సెప్టెంబరు 13 : 15 సంవత్సరాల పాటశాల విద్యార్థి ఒకడు చుంచులెలుకకు గుండె మార్పిడి ఆపరేషన్ జరిపాడు. ఆ విద్యార్థి స్వంతంగా ఒక బ్లడ్ సంస్థనుకూడా నడుపుతూ వుండేవాడు.

ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. జంతువులపట్ల క్రూరంగా వుండరాదన్న చట్టం ప్రకారం యీ దర్యాప్తు జరుగుతున్నది అని ఒక న్యాయస్థానం ప్రకటించింది.

గొప్ప శాస్త్రవేత్త కావాలని కలలు కంటున్న ఆ విద్యార్థి ఒక చుంచు గుండెను దాని తెల్లెలుకు మార్చే ఆపరేషన్ జరిపాడు. ఆ చుంచెలుకకు రుత్తుమందు యిచ్చి, ఆపరేషన్ జరిపినట్లు ఆ విద్యార్థి తెలిపాడు.

ఆ చుంచును పరీక్ష చేయాలని పోలీసులు వచ్చినా, ఆ విద్యార్థి అంగీకరించక తన "రోగి" ఎంతకాలం జీవిస్తుందో చూడాలని తాను కోరుతున్నట్లు చెప్పాడు.

"ఈ చుంచు గురించి మేము బాధపడటంలేదు. కాని విద్యార్థులంతా యీ విధంగా జంతువులపై ఆపరేషన్లు మొదలుపెడితే ఏమవుతుందోనని మా ఆదుర్దా" అని న్యాయస్థానం ప్రతినిధి పేర్కొన్నారు.

Printed and Published for Nageswara Rao Estates Priv. Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad.
Phone : Vijayawada 5667, 5226.